S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 104 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 7 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |



## బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యం

- ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలుసు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తా
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారు
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోం
- భూమి రికార్డులు ట్యాంపరింగ్ చేస్తే జైలే
- భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ
- 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం
- ఆంధ్రప్రదేశ్‌సీఎం చంద్రబాబు

5



# కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

## కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

## అందుకే కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నాడు

- కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బీజేపీ, బీఆర్ఎస్‌ను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నకల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**నిజామాబాద్, ఫిబ్రవరి 6:** నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని

మిగతా 2 లో

## రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

రేవంత్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరణ

2

## మరోమారు గడ్చిరోలిలో కాల్పులు

ముగ్గురు మావోయిస్టుల మృతి



2



2

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

- పిటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ
- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం
- ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం



## మూడు నెలల్లో కొత్త పార్టీ

ముహూర్తం కోసం ఎదురు చూస్తున్న తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత

.. వివరాలు 3లో

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకులు బాగుపడతాయి

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని హరీష్ రావు పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు.

వివరాలు 3వ పేజీలో

## అత్యధిక స్థానాలు గెలుస్తాం

మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ అధ్యక్షుడు రామ్

3



## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారం దేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తం గా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడ నుంది.

4



## పోలీసులతో కలిసి వైసీపీ నేతలపై దాడికి కుట్ర



- టీడీపీ నాయకులు చేస్తున్న దాడులపై న్యాయ పోరాటం చేస్తాం
- జోగి రమేష్ కుటుంబ సభ్యుల పరామర్శ సందర్భంగా మాజీ సీఎం జగన్
- రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు నాగరిక సమాజాన్ని సిగ్గుపడేలా చేస్తున్నాయి.
- గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటికి వెళ్లి చూసినప్పుడు నాగరిక ప్రపంచం తలవంచుకునే పరిస్థితి కనిపించింది



## స్పష్టమైన ఆధారాలున్నా.. ఎదురుదాడి సిగ్గుచేటు

- కల్తీ నెయ్యి వ్యవహారంపై అనిత ప్రెస్ మీట్
- గత వైసీపీ ప్రభుత్వంపై ఆరోపణలు
- హిందువుల మనోభావాలు దెబ్బతీశారంటూ ఫైర్
- జగన్ ఐదేళ్ల పాలన 'కల్తీకి కేరాఫ్ అడ్రస్'గా నిలిచింది

**అమరావతి:** వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో భారీ కుంభకోణం జరిగిందని హోంశాఖ మంత్రి అనిత ఆరోపణలు చేశారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. జగన్ ఐదేళ్ల పాలన 'కల్తీకి కేరాఫ్ అడ్రస్'గా నిలిచిందని, పవిత్రమైన శ్రీవారి ప్రసాదంలోకి కూడా కల్తీని తీసుకొచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. నెయ్యిలో కల్తీ జరిగిందని చెప్పడానికి తమ వద్ద నాలుగు కీలక నివేదికలు ఉన్నాయని అనిత స్పష్టం చేశారు. 2022లోనే మైసూర్‌లోని సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక నెయ్యిలో పామాయిల్ ఉన్నట్లు తేల్చిందని, కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ NDDB అందులో జంతువుల

- మిగతా5లో



# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

## ముగ్గురు మావోయిస్టుల మృతి

**రాయపూర్, ఫిబ్రవరి 6 :** మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఊాఒఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# నాగపూర్ ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి

**నాగపూర్, ఫిబ్రవరి 6:**మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

## రేవంత్ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

## మార్చిలో ప్రారంభానికి సిద్ధమైన

# సనత్‌నగర్ ఆస్పత్రి

## మంత్రి ఆదేశాలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలన

## ఫిబ్రవరి 28లోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం

## ఫిబ్రవరి 12 నుంచి విధుల్లోకి 100 మంది వైద్య సిబ్బంది

**హైదరాబాద్,ఫిబ్రవరి6 :** సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను మార్చిలో ప్రారంభించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణాన్ని విస్తృతంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ ప్రతినిధులతో కలిసి అన్ని అంతస్తులలో కొనసాగుతున్న పనులను సమీక్షించారు. ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సెంట్రల్ స్టెరైల్ సర్వీసెస్ విభాగం సిద్ధతను ప్రత్యేకంగా పరిశీలించారు. ఫిబ్రవరి 28లోగా మిగిలిన అన్ని సివిల్, మౌలిక వసతుల పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రి అంతటా సైన్‌బోర్డులు వంటి సహాయక వసతులను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈపీసీ పరిధిలోని వైద్య పరికరాలన్నీ ఇప్పటికే అమర్చినట్లు కాంట్రాక్టర్ వెల్లడించగా, మొత్తం 540 వైద్య మరియు అనుబంధ పరికరాల కొనుగోలు పక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఆసుపత్రి కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా పరికరాల పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహించేందుకు వైద్య, సాంకేతిక సిబ్బందిని వెంటనే నియమించాలని వైద్య విద్యా డైరెక్టర్‌ను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుంచి 28 మధ్య తొలి దశలో 100 మంది వైద్య, పారా వైద్య మరియు హౌస్‌కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. నెలాఖరుకు పూర్తి సిబ్బంది నియామకం పూర్తవుతుందని వెల్లడించారు.మార్చిలో సనత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి రానుండటంతో, హైదరాబాద్ నగరానికి మరో కీలక ప్రభుత్వ వైద్య సంస్థగా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు.




# కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతామన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్‌లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి




ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నార్డు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నా రు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రెండేళ్లలో రూ.20 వేల కోట్లు

- ప్రపంచ అగ్ర నగరాలతో పోటీ పడే మహానగరంగా హైదరాబాద్
- 27 మున్సిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** హైదరాబాద్ మహానగర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే రూ.20 వేల కోట్లను కేటాయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నిధులతో అనేక అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తికాగా, మరికొన్ని పనులు వేగంగా ప్రగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ స్థాయిలో నగరాభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి అని స్పష్టం చేశారు. శుక్రవారం హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలో రూ.1,950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో రూ.12,500 కోట్లు, ఇతర నగరాభివృద్ధి కార్యక్రమాలకు రూ.4,365 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల నాణ్యతలో హైదరాబాద్ దేశంలోని నగరాలతోనే కాకుండా ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీ పడుతున్న మహానగరంగా ఎదుగుతోందని తెలిపారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. ఈ నిర్ణయంతో సమగ్ర ప్రణాళిక, సమాన పౌర సేవలు, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఏకరీతి అభివృద్ధి




సాధ్యమైందన్నారు.

### 7,032 కోట్లతో భారీ ప్రాజెక్టులు

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్ కింద 45 ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, 10 ప్రధాన రోడ్డు విస్తరణ ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు రూ.1,090 కోట్లు, పడమటి కారిడార్‌లో మల్టీలెవల్ ఫ్లైఓవర్లకు రూ.837 కోట్లు, ఉత్తర హైదరాబాద్‌లో ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లకు రూ.960 కోట్లు, తూర్పు హైదరాబాద్‌లో కనెక్టివిటీ మెరుగుదలకు రూ.416 కోట్లు, దక్షిణ భాగంలో రోడ్డు విస్తరణకు రూ.863 కోట్లు వెచ్చిస్తున్నామని వివరించారు. ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోందని, ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేయడమే కాకుండా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌ఉ2047 కింద హైదరాబాద్‌ను కోర్ అర్బన్ ఎకానమీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వరదల నివారణ, వాతావరణ అనుకూలత కోసం సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలన కలిగిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# న భూతో న భవిష్యత్తు అనేలా ‘గద్దర్ ఫిల్మ్ అవార్డులు‘




## ప్రపంచ సినీ కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## సినిమా స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** ప్రజా గాయకుడు గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆయన పేరిట ఇచ్చే ‘గద్దర్ ఫిల్మ్ అవార్డుల‘ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఉగాది పర్వదినం సందర్భంగా న భూతో న భవిష్యత్తు అన్న రీతిలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల సినిమా స్క్రీనింగ్ ప్రక్రియను ఆయన అధికారికంగా ప్రారంభించారు. విశ్వవ్యాప్త సినీ హబ్‌గా భాగ్యనగరం: ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా అవార్డుల ఫంక్షన్‌ను నిర్వహించాలని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) కు సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ కేవలం తెలుగు పరిశ్రమకే కాకుండా, భారతదేశంలోని వివిధ భాషా చిత్రాలకు ప్రధాన కేంద్రంగా మారాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. నగరంలోని సానుకూల వాతావరణం, నిపుణుల లభ్యత, మరియు శాంతిభద్రతలను ఉపయోగించుకుని హైదరాబాద్‌ను ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఒక ‘బ్లూ ప్రింట్‘ సిద్ధం చేసుకుని ముందుకు సాగుతోందని వివరించారు. సామాజిక మార్పు కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని, ఆయన జ్ఞాపకార్థం రెండవ ఏడాది ఈ అవార్డులను ప్రభుత్వం నిర్వహిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలకు ఈ అవార్డులను అందజేయనున్నట్లు వెల్లడించారు. సినిమా పరిశ్రమకు ఆర్థికంగా, సామాజికంగా లేదా శాంతిభద్రతల పరంగా ఎలాంటి అవసరం ఏర్పడినా అర్ధరాత్రి కూడా ప్రభుత్వం తలుపు తట్టవచ్చని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పారదర్శకంగా అవార్డుల ఎంపిక: గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా ముందుకు తీసుకెళ్తున్న ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజును ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. అవార్డుల ఎంపిక ప్రక్రియలో జూరీ చైర్మన్ మణిశర్మ నేతృత్వంలోని కమిటీ ఎలాంటి తరతమ భేదాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల బిజీ వల్ల సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి కోమటిరెడ్డి హాజరు కాలేకపోయారని, అయితే సినిమా రంగాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని వారు సందేశం పంపారని భట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకులు బాగు

- జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్
- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6:** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

## కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి. ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కేటీఆర్ అన్నారు.



# అత్యధిక స్థానాలు గెలుస్తాం

- మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం
- పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు. ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..



# పార్టీలో తన వర్గాన్ని దూరం పెట్టారు

## రాజకీయంగా దెబ్బకొట్టేందుకు యత్నాలు

## కాంగ్రెస్ తీరుపై జీవన్ రెడ్డి ఆవేదన

**జగిత్యాల, ఫిబ్రవరి 6:** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరఫున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్ర్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

## ముహూర్తం కోసం ఎదురు చూస్తున్న తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# పవన్ ప్రచారం రద్దు



**నల్లగొండ, ఫిబ్రవరి 6:** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..



సంపాదకీయం

# బానిస భావజాలంలో విమర్శల జోరు!

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుం టారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావనకు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

● కనీస వేతనాల అమలుకు డిమాండ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడ నుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది. క్యాబ్ సేవలను నియంత్రిం చేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ప్లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# ఇస్లామబాద్‌లో ఆత్మాహుతి దాడి

సుమారు 25మంది దుర్మరణం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 25మంది మరణించగా.. 80 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్చలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్చలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.



# ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

## ఇప్పుడు న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటారా

## ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

## యధాతథంగా ద్రవ్యపరపతి విధానం


## ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**ముంబై, ఫిబ్రవరి 6:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపె ట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొ చ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమో దవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవ త్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యో ల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని ఆర్బీ ఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# ఇష్టం లేనప్పుడు చెప్పలేం

## గర్భం కొనసాగించాలని ఎలా అంటాం ● మైనర్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ:** సంతానోత్పత్తికి సంబంధించి మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కును సుప్రీంకోర్టు సమర్థించింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతైన ఓ యువతి 30 వారాల గర్భాన్ని తొలగించేందుకు అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం అనుమతించింది. గర్భ విచ్ఛితికి అనుమతిని నిరాకరిస్తూ ముంబై హైకోర్టు ఇంతకుముందు ఇచ్చిన ఆదేశాలను జస్టిస్ బీవీ నాగర్నత సారథ్యంలోని సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది. మహారాష్ట్రకు చెందిన బాలిక తన బాయ్‌ఫ్రెండ్‌తో రిలేషన్ కారణంగా కొన్ని నెలల క్రితం గర్భవతైంది. అప్పటికి ఆమెకు 17 ఏళ్లు. ప్రస్తుతం 18 ఏళ్ల నాలుగు నెలలు. 30 వారాల గర్భిణి. అయితే గర్భాన్ని కొనసాగించాలని తాను కోరుకోవడం లేదంటూ ముంబై హైకోర్టును ఆమె ఆశ్రయించింది. అయితే ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం గడువు మించిపోయిందంటూ హైకోర్టు ఆమె విజ్ఞప్తిని తోసిపుచ్చింది. దీంతో ఆ బాలిక సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బాలిక తరఫు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపిస్తూ, ప్రెగ్నెన్సీని కొనసాగించాలని ఒత్తిడి చేస్తే సామాజిక కళంకం తలెత్తే అవకాశం ఉండవచ్చనే కారణంగా ఆమె మానసిక ఆందోళనకు గురికావచ్చన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. గర్భవిచ్ఛితికి నిర్ణయం తీసుకోవడం ఆలస్యమైనప్పటికీ అప్పీలుదారు హక్కును తప్పనిసరిగా పరిరక్షించాల్సి అంటుందని పేర్కొంది. ఆమె ఇష్టం లేకుండా గర్భాన్ని కొనసాగించాలనడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. గర్భవిచ్ఛితికి అనుమతించినా అమ్మాయికి ఎలాంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్నట్టు పేర్కొంది. యువతి నుంచి లిఖితపూర్వక అండర్‌టేకింగ్ తీసుకోవాలని, గర్భవిచ్ఛితికి వైద్యులను అనుమతిస్తున్నామని తీర్పు వెలువరించింది.

# బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యం

**కర్నూలు:** వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదు రుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారు పాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. భూమి రికార్డులు ట్యాంపరింగ్‌కు పాల్పడే వారిని జైలుకు పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో మీ భూమి మీహక్కు కింద పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2027 డిసెంబరు నాటికి సర్వే పూర్తి చేసి రాష్ట్రంలో రైతులు, భూయజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భవిష్యత్ లో ఎవరూ ట్యాంపరింగ్ చేయకుండా, ఒక్క పైసా అవినీతికి తావు లేకుండా రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో పశ్చిమ తాలూకాకు నీరు అందిస్తే రాష్ట్రమంతటా నీరు ఇచ్చినట్టే. వారసత్వంగా వచ్చిన ఆస్తిపై వేరే వారి ఫొటోలు వేయడమేంటని గత ఎన్నికల్లో నేను ప్రశ్నించాను. గత పాలకులు తప్పుడు విధానాలతో ప్రజలను బానిసలు చేయాలని కుట్ర చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తెచ్చారు. ప్రజల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు పులివెందుల నుంచి మనుషులను తెచ్చుకున్నారు. రీ సర్వే పేరుతో రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం శాడిజం కాదా? లక్షల ఎకరాల ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారు. రికార్డులు తారుమారు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలిప్యాడ్ కోసం..70 ఏళ్లుగా పక్కా డాక్యుమెంట్లు ఉన్న భూమిని ఒక వ్యక్తి దగ్గర బలవంతంగా తీసుకుని ప్రభుత్వ భూమిగా మార్చేశారు. ఇదేమని అడిగితే 22 ఏలో పెట్టి వివాదం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్ద నుంచి వస్తున్న ఫిర్యాదుల్లో 80 శాతం పైగా అర్జీలు రెవెన్యూ పరమైనవే



**ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలుసు**

- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తా
- కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేయించారు
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోం
- భూమి రికార్డులు ట్యాంపరింగ్ చేస్తే జైలే
- భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ
- 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం
- ఆంధ్రప్రదేశ్‌సీఎం చంద్రబాబు

వస్తున్నాయి. రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి ఏమీ తెలీనట్టు గత ఐదేళ్లు బ్రహ్మాండంగా పాలన చేసినట్టు మాట్లాడుతున్నారు. మీరు సమర్థవంతంగా పని చేస్తే ఇన్ని సమస్యలు ఎలా వచ్చాయి? నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాను. నా జీవితంలో ఇలాంటి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదని' సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో ముందుగా పంపిణీ చేపట్టాం. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మందికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కలుగట్ల గ్రామంలో 1,178 కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసుకుంటున్నాం. ఇప్పటివరకూ 37 లక్షల 40 వేల పట్టా దారు పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇందులో 19 లక్షలు లక్షలు ఇప్పటికే పంపిణీ చేయగా..18 లక్షల 40 వేలు ఏప్రిల్ లోగా పంపిణీ చేస్తాం. ఇది కాకుండా 9,500 గ్రామాల్లో సర్వే చేయాలి. అవి చేస్తే 60 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం వస్తుంది. 2027 డిసెంబర్ నాటికి ప్రతి ఒక్కరికీ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జాయింట్ ఎల్పీఎంల విషయంలో వివాదాలు పరిష్కరించుకోవాలని' ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసిపిపై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

**విజయవాడ :** ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.



# ఎన్నికల బరిలో అంబటి కూతురు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహాగానాలకు ఎప్పుడూ కొదవ ఉండదు. వాస్తవంగా ఏమి జరుగుతున్నవి కాకుండా, జరగవచ్చున్న అంచనాలే చాలాసార్లు పెద్ద చర్చకు దారి తీస్తుంటాయి. తాజాగా అలాంటి ప్రచారమే ఒకటి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు కు సంబంధించిన ఘటనల తరువాత



మొదలైన చర్చలు ఇప్పుడు ఆయన కుటుంబం వరకూ వెళ్లాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంబటి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం, ముఖ్యంగా ఆయన కుమార్తెలతో మాట్లాడిన తీరు ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది.గుంటూరు జిల్లా (లోని అంబటి ఇంటికి జగన్ వెళ్లిన సమయంలో ఆయన కుమార్తె మౌనిక మీడియా ముందు కనిపించడం, ఇంటిపై జరిగిన దాడులకు సంబంధించిన పత్రాలు, ఫోటోలను అందించడం రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపింది. ప్రెస్‌మీట్‌లో కూడా ఆమె జగన్ పక్కనే నిలబడి సహకరించడం గమనార్హంగా మారింది. దీనితో వైసీపీ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్రపై ఆసక్తికరమైన విశ్లేషణలు మొదలయ్యాయి.ఇదిలా ఉండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ భవిష్యత్ ప్రణాళికలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ నియోజకవర్గం పార్టీకి అనుకూలంగా రాలేదు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి ఎదురవడంతో 2029 ఎన్నికలపై పార్టీ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అంబటి రాంబాబును అక్కడ ఇంచార్జిగా నియమించడం, ఆయన రాజకీయ కార్యకలాపాలను ఆ ప్రాంతంలో పెంచడం ఈ ఆలోచనలకు బలం చేకూర్చింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కి ధీటుగా ఈసారి మహిళా అభ్యర్థినే నిలబెట్టాలన్న ఆలోచన వైసీపీలో చర్చకు వస్తోందని అంటున్నారు. అంబటి ఇంటిపై దాడి ఘటన తరువాత, మౌనిక మీడియాతో మాట్లాడిన తీరు, జగన్ పరామర్శ సమయంలో ఆమె చూపిన ఆత్మవిశ్వాసం చూసిన తర్వాత ఆమెను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న అభిప్రాయం కొంతమంది నేతల్లో వ్యక్తమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.మహిళా అభ్యర్థి, పైగా బాధిత కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అయితే ప్రజల్లో సానుభూతి లభించే అవకాశముందని కొందరు భావిస్తున్నారు. దీనితో పాటు మహిళా కార్డు, విక్టిమ్ కార్డు రెండూ కలిసి పనిచేస్తాయన్న లెక్కలూ వినిపిస్తున్నాయి. అంబటి రాంబాబు కూడా తన కుమార్తె రాజకీయ ప్రవేశానికి సహకరిస్తారన్న మాటలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ఇప్పటికి కేవలం ప్రచారాలే. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. రాజకీయాల్లో ఊహాగానాలు నిజమవుతాయా లేక కాలంతో కలిసి మాయమవుతాయా అన్నది వేచి చూడాల్సిందే.



## పోలీసులతో కలిసి వైసీపీ నేతలపై

# దాడికి కుట్ర

- టీడీపీ నాయకులు చేస్తున్న దాడులపై న్యాయ పోరాటం చేస్తాం
- జోగి రమేష్ కుటుంబ సభ్యుల పరామర్శ సందర్భంగా మాజీ సీఎం జగన్
- రాష్ట్రంలో ఘటనలు నాగరిక సమాజాన్ని సిగ్గుపడేలా చేస్తున్నాయి.
- గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటికి వెళ్లి చూసినప్పుడు నాగరిక ప్రపంచం తలవంచుకునే పరిస్థితి కనిపించింది

**విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి జోగి రమేష్ నివాసాన్ని వైయస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముం దుగా దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు నాగరిక సమాజాన్ని సిగ్గుప డేలా చేస్తున్నాయి. గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటికి వెళ్లి చూసినప్పుడు నాగరిక ప్రపంచం తలవంచుకునే పరిస్థితి కనిపించింది. ఐదు కార్లను ధ్వంసం చేశారు. ఇంట్లోకి చొరబడి అద్దాలు పగలగొట్టారు. ఇంట్లో ఉన్న మహిళలను దుర్భాషలాడారు. ఆఫీసును తగలబెట్టారు. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగాయి. సాయంత్రం ప్రారంభమైన దాడి అర్ధరాత్రి వరకు కొనసాగింది" అని వైఎస్ జగన్ తెలిపారు. అదే పరంపరలో జోగి రమేష్ ఇంటిపై కూడా దాడి జరిగింది. యాసిడ్ బాటిళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. యాసిడ్ పడిన ప్రాంతాల్లో గోడలు, తలుపులు కాలిపోయాయి. స్విచ్ బోర్డులపై పడితే పెద్ద ప్రమాదం జరిగేది. ఇంట్లో 80 ఏళ్ల వద్ధుడు ఉన్నాడు. ఇది హత్యాయత్నం కాదా?" అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు పోలీసులతో కలిసి దాడులకు కుట్ర పన్నారు. డీసీపీ, సీఐలతో కలిసి టీడీపీ నాయకులు సమావేశాలు నిర్వహించిన ఫోటోలు, వీడియోలు ఉన్నాయి. పోలీసుల సమక్షంలోనే పెట్రోల్ బాంబులు విసిరి దాడులు చేశారు" అని ఆరోపించారు. ఈ దాడులపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ నుంచి సుప్రీం కోర్టు వరకు వెళ్తాం. రాష్ట్రంలో జరుగుతున్న జంగిల్ రాజ్‌ను దేశానికి తెలియజేస్తాం. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడీ దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం" అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

## స్పష్టమైన ఆధారాలున్నా..

# ఎదురుదాడి సిగ్గుచేటు

-మొదటిపేజీ తరువాయి

కొవ్వు ఉన్నట్లు నిర్ధారించిందని తెలిపారు. ఇక ఎన్‌డిడిబి రిపోర్ట్ ప్రకారం అది నెయ్యే కాదని, రసాయనాల ముద్ద అని తేలిందని, సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ కూడా కల్తీని ధృవీకరించిందని అన్నారు. ఇంత స్పష్టమైన ఆధారాలున్నా వైసీపీ నేతలు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేవలం కొంతమందికి లబ్ధి చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా నీరుగార్చారని, రూ.254 కోట్ల ఈ స్కామ్‌లో అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిదే ప్రధాన బాధ్యత అని అనిత ఆరోపించారు. ఆయన సంతకం లేకుండా ఇది ఎలా జరిగిందని ప్రశ్నించారు. "కల్తీ జరగలేదని చెప్పడానికి వైసీపీ దగ్గర ఒక్కటంటే ఒక్క అధికారిక నివేదిక ఉందా? 'సాక్షి' పత్రికలో వచ్చే రాతలే మీకు రిపోర్టులా?" అని ఆమె ఎద్దేవా చేశారు. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపి మహాపచారానికి ఒడిగట్టారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అనుమతి లేకుండా 'పరామర్శ యాత్రల' పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హోంమంత్రిగా హెచ్చరించారు. దైవద్రోహానికి పాల్పడినందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని అన్నారు.

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలి



**అమరావతి:** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని రాష్ట్ర సాంఘిక సం క్షేమ, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జిల్లా, మండల, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులకు, అర్బన్ స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, సీనియర్ సిటిజన్ల సంక్షేమ, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, స్వర్ణ మండల, స్వర్ణ జిల్లాల ద్వారా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధించడమే లక్ష్యమని అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం మేరకు 'విజన్ 2047'లో భాగంగా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్'ను సాధించడమే లక్ష్యమన్నారు. జిల్లా, మండల స్థాయి అర్బన్ లెవల్ స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులందరులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల గతంలో వేర్వేరు క్యాడర్‌లలో ఉన్న అధికారులందరికీ నేడు ఇప్పుడు పదోన్నతులు లభించాయని ఆయన పేర్కొన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది ప్రతి పౌరునికి సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ శాఖ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో 'గ్రామ వార్డు సచివాలయ శాఖ'గా ఉన్న పేరును నేడు 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖగా మార్చామన్నారు. సచివాలయాల పర్యవేక్షణ కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులతో కూడిన మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏడీసీ సీబీ అండ్ హెచ్‌ఆర్ జీవీ సూర్యనారాయణ, ఏడీసీ డీఎస్ ఎస్. గౌతమి, చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ సీహెచ్. చిన్నారావు, ప్రణాళిక శాఖ అధికారి అనంత శంకర్, తదితర అధికారులు ఓరియెంటేషన్ పై ఉద్యోగులకు, అధికారులకు అవగాహన కల్పించారు.

# పురపీఠంపై బిఅరెస్ జెండా ఎగురేస్తాం.

**చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నరసింహులు**

**సాయిపూర్ 9,10 వార్డులలో బిఆర్ఎస్ కు జననిరాజనం..**



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** వరుసగా 4వ సారి 9వ వార్డ్ పట్లోళ్ల నర్సింహులు కుటుంబానికి కె సొంతం..36 వార్డులలో బిఆర్ఎస్ జెండా ఎగరేసి రోహిత్ రెడ్డి ఆశిశులతో చైర్మన్ కుర్చీ బిఆర్ఎస్ పార్టీదే.తాండూరు పట్టణంలోని 9,10వ వార్డు సాయిపూర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఅర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వెయ్యాలని వార్డులో ప్రచారం నిర్వహించారు

# సింథటిక్ ట్రాక్ నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ పరిశీలన



**ఖమ్మం, ఫిబ్రవరి 6 :( సమయం న్యూస్ ) :** స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నూతనంగా ఏర్పాటు చేసుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

# 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎం.కృష్ణంరాజు ఇంటింటి ప్రచారం



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్ :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 7వ వార్డు లో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగింది..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎం.కృష్ణంరాజు ను భారీ మెజార్టీతో గెల్పించాలని..ప్రతి ఓటర్ల ను కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ఓటర్లను అభ్యర్థి కోరారు...ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి

- 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా కంకి కొడవలి గుర్తుపై గంటి సురేష్ కుమార్ అనే నేను పోటీలో ఉన్నాను, దయచేసి 6వ వార్డు ఓటర్లు ఈనెల 11న జరిగే పోలింగ్ లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నాను,ఈ వార్డు సమస్యలు, ప్రజల అభిప్రాయాలు బాగా తెలిసిన వాడిని, 6 వ ఓటర్లందరూ నాకు మద్దతు తెలిపి గెలిపిస్తే నిత్యం మీలో ఒకడిగా ఉంటూ మీ ఇంట్లో ఒక అన్నగా,తమ్ముడి వలె 6వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా, గతంలో చాలామంది ప్రజా ప్రతినిధులు అనేక హామీలు ఇచ్చారు,గతంలో ఉన్న ప్రజా ప్రతినిధుల వలె అది చేస్తా ఇది చేస్తా అని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత హామీలను గాలికి వదిలేసినట్టు కాకుండా, గాలికి గాయం కానే కాదు.. నిప్పుకి చెదలు పట్టబోదు..నీటిని ఎవ్వడు కోయలేడు... భూమిని ఎవడు దాచలేడు అనేది ఎంత నిజమో అంతే నిజాయితీగా 6వ వార్డుకు ఏమి అవసరమో వార్డు ప్రజలతో చర్చించి మీ అందరి నిర్ణయం మేరకు పనిచేస్తూ, కౌన్సిలర్ గా ఆదర్శంగా ఉంటూ ఓటర్ల పట్ల ఎటువంటి భేదభిప్రాయాలు చూపకుండా కలిసిమెలిసి ఉంటూ రాజకీయాలలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి మన వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 6:( సమయం న్యూస్ ) :** నగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు.చెత్త వాహనాల మూవ్ మెంట్ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్.ఆర్.ఎస్. విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని,డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలివరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రెయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు.నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీకి పన్ను కట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆన్నారు.మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా వాటర్ అందించాలని, పార్కులలో పచ్చదనం మెయింటైన్ చేసేందుకు వాటరింగ్ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు.నగరంలో నూతనంగా వేస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ఫుట్ పాత్ లపై ఎటువంటి ర్యాంప్ నిర్మాణాలకు కూడా అనుమతించవద్దన్నారు.రోడ్డు విస్తరణ జరిగే చోట తప్పనిసరిగా పేవ్ మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు.వాయు కాలుష్యానికి ముఖ్య కారణం రోడ్డు మీద ఉండే డస్ట్ కారణంగా ఉంటుందని, దీని నివారణకు మనవంతు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు.నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.నగరంలోఎస్.టి.పి. ల నిర్మాణానికి అవసరమైన భూములు ఫిబ్రవరి 15 నాటికి అప్పగిస్తామన్నారు.నగరంలో పెండింగ్ ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను అదనపు లేబర్ పెట్టి 4 వారాల్లో పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలకు ఎవరు ఫీడ్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కుక్కలకు అన్నం పెట్టడం వలన అలవాటుగా మారి, అన్నం దొరకని రోజు అవి దాడులకు పాల్పడుతున్నాయని, ఈ అంశం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ఎక్కడా డార్క్ ఏరియా ఉండకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బ్రిడ్జి నిర్మాణం రోడ్డు వెడల్పు


- షాపులు కోల్పోతున్న పేదలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కార్పొరేటర్ల డిమాండ్




**ఖమ్మం , ఫిబ్రవరి 6 : ( సమయం న్యూస్ ) :** నిజాం కాలంలో మున్నేరుపై నిర్మించిన బ్రిడ్జి కు కాలం చెల్లి పోవటంతో , జనాభా విస్తరణతో నూతన బ్రిడ్జి నిర్మాణం అవసరమైన నేపథ్యంలో ఆ పాతబ్రిడ్జి పక్కనేనూతన బ్రిడ్జి( తీగల వంతెన )నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ మార్చి నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. త్వరితగతంగా నిర్మాణం పనుల నిమిత్తం సమీపంలోని సొందు షహిద్దర్గా కాంప్లెక్స్ లోని చాలా దుకాణాలు రోడ్డు వెడల్పు కారణంగా కోల్పోవాల్సిన పరిస్థితి. ఆ షాపులలో పేదలు వివిధ రకాల వ్యాపారాలు నర్వహించుకుంటూ గత పాతిక సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత నూతన బ్రిడ్జి నిర్మాణం రోడ్డు వెడల్పు నేపథ్యంలో సొంధు షాహిద్ దర్గా కాంప్లెక్స్ లోని అనేక షాపులునేలమట్టం కానున్నాయి. షాపులు కోల్పోతున్న పేదల మొహాలలో విషాదం వర్ణాతీతంగా అందరి గుండెలను ద్రవింప చేస్తోంది. ఈ షాపులు కోల్పోతున్న పేదలు అకస్మాత్తుగా తమ ఉపాధి అవకాశాలు మృగ్యం కావడంతో దిక్కు తోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కారణంగా తమతో పాటు తమ కుటుంబాలు కూడా రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొందనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం మున్నేరు తీగల వంతెన నిర్మాణంలో భాగంగా సొందు షహీద్ దర్గా మసీదు కాంప్లెక్స్ లోని షాపులను రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కూల్చేయత్నం చేస్తుండంతో అక్కడి షాప్ యాజమాన్యులైన పేదలు ఆందోళన తల పెట్టగా 47వ డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు , 35 డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు , రెండుడివిజన్ నాయకులు, వారికి సంఘిభావం తెలిపి, వారి ఆందోళనకు మద్దతు పలికారు. షాపుల తో పాటు ఉపాధి కోల్పోతున్న పేదలకు తగు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే కూల్చివేతల కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# కోస్గి మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారం

**మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,ఇంచార్జ్ ఇంతియాజ్**



**కోస్గి మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,కోస్గి మున్సిపల్ ఇంఛార్జి ఇంతియాజ్ తో కలిసి జోరుగా ప్రచారం చేశారు. 8,9,10,11,12,14,15,16వార్డులో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వెయ్యాలని కోరారు.కెసిఆర్ ఇచ్చిన పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని తప్పకుండ కారు గుర్తుకు ఓటు వేస్తామని మహిళలు, వృద్దులు ముక్తకంఠంతో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి చెప్పారు.కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు అడిగారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కోస్గిని మున్సిపాలిటీగా చేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వనిదే అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 100 కోట్ల నిధులు తెచ్చి కోస్గిని అభివృద్ధి చేశామన్నారు.రాబోయేది బిఆరెస్ ప్రభుత్వమే,కోస్గి మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు



# రాయపోల్‌లో ఉపాధి హామీ 4వ విడత సామాజిక తనిఖీ గ్రామసభలు

**రాయపోల్, ఫిబ్రవరి 6:**రాయపోల్ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 4వ విడత సామాజిక తనిఖీ గ్రామసభలు శుక్రవారం నిర్వహించారు. మండలంలోని రాశీ సాగర్,అంకిరెడ్డిపల్లి, అనాజీపూర్, రామారశీ, ఎల్కల్,వడ్డేపల్లి, వీరారెడ్డి పల్లి, టెన్కంపేట,లింగారెడ్డి గ్రామాల్లో ఈ గ్రామసభల్లో ఉపాధి హామీ పనుల అమలు, కూలీల హాజరు, చెల్లింపులు,పనుల నాణ్యత తదితర అంశాలపై సామాజిక తనిఖీ బృందాలు పరిశీలన చేపట్టాయి.గ్రామస్థులు తమ అభిప్రాయాలు, సూచనలు,ఫిర్యాదులను నేరుగా తెలియజేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు.ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత పెంచడమే లక్ష్యంగా సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఎక్కడైనా అవకతవకలు ఉంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామసభల్లో డీఆర్పీలు, బీఆర్పీలు, సంబంధిత అధికారులు పాల్గొని వివరాలు సేకరించారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు గ్రామస్థులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వాసుదేవ్,ఉసిగారి స్వామి, రాజాగారి రేణుక,వెంకటయ్య,శశికాంత్,స్వామి,టెక్నికల్ అసిస్టెంట్ రవి,వివిధ గ్రామాల సెక్రెటరీ,పిల్డ్ అసిస్టెంట్ లు,ఉపాది హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ ఎన్నికల్లో పీవో, ఏ పీవో ల పాత్ర కీలకం

**● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణపేట, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** మున్సిపాలిటీ ఎన్నికలలో పివో ఏపీఓల పాత్ర కీలకమని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం మక్తల్ మున్సిపాలిటీకి కేటాయించబడిన పీవో,ఏపీవోలకు మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలలో పనిచేసిన అనుభవంతో మున్సిపాలిటీ ఎన్నికలను కూడా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను జరిపించాలని, పీవో లు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అందులోని నియమ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం వరకే ముగిసిందని, వెంటనే ఓట్ల లెక్కింపు ఉండేదని, కానీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపునకు మధ్యలో ఒక రోజు గ్యాప్ ఉంటుందని ఆమె తెలిపారు. కాగా శుక్రవారం నాటి శిక్షణ కు కొందరు పీవోలు, ఏపీవోలు నిర్ణీత సమయంలో హాజరు కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అందరూ నిబద్ధత తో పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఆలస్యంగా ఎంతమంది వచ్చారో పేర్లు రాసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు కు సూచించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి ఈ నెల 7,8 తేదీలలో వారి వారి మున్సిపాలిటీ కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ కు ఆలస్యంగా వచ్చినట్లే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి కూడా రావద్దని, ఆ రోజు ఉదయం 9 గంటల వరకు మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ కేంద్రానికి విధిగా చేరుకోవాలని ఆమె ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల మాదిరిగా ఈ ఎన్నికలలో దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదని, మక్తల్ పట్టణ పరిధిలో కిలో మీటర్ లోపే పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, మక్తల్ మున్సిపాలిటీ కి సంబంధించి మొత్తం 16 వార్డులకు గాను 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను విజయ వంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు,ఇంజినీర్,మేనేజర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా నర్వ మండల తహేసిల్దార్గా ట్రైనీ కలెక్టర్ కె. ప్రణయ్ కుమార్ ఐ.ఏ.ఎస్



**నర్వ మండలం, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** (తేది: 06.02.2026 నుండి 11.03. 2026 వరకు) 5 వారాల కాలపరిమితికి గాను నేడు అధికారికంగా విధులు స్వీకరిం చారు. నర్వ మండల అభివృద్ధి కొరకై District Administration Asst. Collector ని నర్వ మండలానికి తహేసిల్దార్ గా 5 వారాల కాలపరిమితికి గాను నియమించడం జరిగింది. అందుకు గాను ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ, నర్వ మండలంలో,మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని. అదేవిధంగా. ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి. భూముల సర్వే విషయమై శనివారం జంగం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామసభ లో పాల్గొనడం జరుగుతుంది అని తెలిపారు. 5 వారాల వ్యవధిలో మండల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నర్వ మండల అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## మఖ్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మక్తల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** మక్తల్ పట్టణ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. 5 బ్లాకుల్లో చేపట్టాల్సిన నిర్మాణ పనులు ప్రస్తుతం మూడు బ్లాకుల వరకే కొనసాగుతున్నాయని, మిగతా రెండు బ్లాకుల పనుల్లో వేగం పెంచాలన్నారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు జరగాలని సూచించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్ ను ఆమె పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో ఇటీవలే మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేసి ప్రారంభించిన రూ.200 కోట్ల వ్యయం గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులను తొందరగా ప్రారంభింప చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఎస్ఐడీసి ఈ ఈ వేణుగోపాల్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటానికి విజయం.

**మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జోక్యంతో సమస్య పరిష్కారం**



**అలియాబాద్ ఫిబ్రవరి6( సమయం న్యూస్) :** హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్‌లో కార్మికులకు డైలీ జీతం రూ.85-180 పెంపుశామీర్‌పేట / అలియాబాద్ :అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేటలో ఉన్న హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో కార్మికులు చేపట్టిన జీతాల పెంపు ధర్నా విజయవంతంగా ముగిసింది. ఎమ్మెల్యేల జోక్యంతో కార్మికుల సమస్యకు సానుకూల పరిష్కారం లభించింది.

గత కొన్ని సంవత్సరాలుగా హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో సుమారు 1200 మంది కార్మికులు కాంట్రాక్ట్ లేబర్‌గా అతి తక్కువ జీతాలతో పనిచేస్తూ, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీవనం కొనసాగించడం కష్టంగా మారిన పరిస్థితుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో డైలీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు గత మూడు రోజులుగా కంపెనీ ఎదుట ఐక్యంగా ధర్నా చేపట్టారు. కార్మికుల ఆవేదనను గుర్తించిన ఎమ్మెల్యేలు కార్మికుల తరఫున కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యేల చొరవతో హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ ద్వారా యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, ప్రస్తుతం కార్మికులకు అందిస్తున్న డైలీ నగదు వేతనంపై రూ.85-180 పెంపు చేయడానికి అంగీకారం సాధించారు. ఈ నిర్ణయంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయించినందుకు ఎమ్మెల్యేలకు కార్మికులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్ సౌలభ్యం

**ఈ నెల 7,8 తేదీల్లో పెసిలిటేషన్ సెంటర్ లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు**



**మహబూబ్ నగర్ ఫిబ్రవరి06( సమయం న్యూస్). :** ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తమకు ఓటు హక్కు కలిగిన మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేయు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లోఫిబ్రవరి 7, 8 వ తేదీలలో కూడా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం రా.ఎ.రా మెడికల్ కాలేజీ ఆడిటోరియం లో జరిగిన పి.ఓ, ఏ.పి.ఓ లకు నిర్వహించిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపిబ్రవరి 8,9 తేదీల్లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ ,భూత్పూర్, దేవరకద్ర మునిసిపల్ కార్యాలమునందు ఈ సదుపాయము ఉంటుందని ఆమె తెలిపారు. ఓటు హక్కును, ఫెసిలిటేషన్ సెంటర్ లో వినియోగించుకునేందుకు ఉద్యోగస్తులు తమ ఎన్నికల విధుల ఉత్తర్వులు, ఎపిక్ కార్డ్ కాపీని నింపిన ఫారం 12 తో పాటు జత పరచి అక్కడే సమర్పించాలని తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలో నాలుగు చైర్మన్ స్థానలు కాంగ్రెస్ పార్టీ కైవసం

**జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**



**తాండూరు, మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్, గాంధీ చౌక్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు, డీసీసీ అధ్యక్షులు ధారసింగ్ నాయక్....ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యవంతులకు, యువకులకు, పార్టీ కోసం కష్టపడ్డ వారికీ పార్టీ అభ్యర్థులుగా అవకాశం ఇచ్చారు. సామాజిక న్యాయం పాటిస్తూ బీసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పాలనలో పాత తాండూర్ కొత్త తాండూర్ కాబోతుంది. రెండేళ్ళ పాలనలో ప్రతి కుటుంబంకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరిగింది. గతంలో కరెంటు చార్జీలు పెరిగితే రోడ్లపై ధర్నాలు చేస్తే మన ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ అందిస్తున్నాంప్రజాప్రభుత్వంలో దాదాపు 50 వేల పైగ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగింది. త్వరలో ప్రభుత్వ ఉద్యోగలకు నోటిఫికేషన్స్ విడుదల. నూతన రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. బీజేపీ - బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేను మాటలు చెప్పను, శిలాఫలకాలు వేయను, పని చేసి చూయిస్తా. తాండూర్ రాజకీయాలలో ఎన్నడూ లేని విధంగా సామాజిక న్యాయం పాటిస్తూ సీట్ల కేటాయింపు జరిగింది. సాంప్రదాయ రాజకీయాలకు చెక్ పెడుతూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో ఉన్న అభ్యర్థులకు మీ ఇంటి బిడ్డగా భావించి ఓటేయ్యంటి. తాండూర్ మున్సిపల్ కు రెండేళ్ల పాలనలో దాదాపు రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చిలుక వాగు, గొల్లచెరువు, పాత తాండూర్ రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభించడం జరిగింది. పాత తాండూర్ బ్రిడ్జి గత పాలకుల నిర్లక్ష్యంతో నష్టం ఎక్కువ జరుగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తక్కువ మొత్తంలో నష్టం జరిగేట్లు డిజైన్ చేయడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణంలో ఇళ్ల కోల్పోయిన బాధితులందరికీ ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. తాండూర్ పట్టణంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు కాగ్నా నది నుంచి అందించడానికీ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీఠ వేయడం జరిగింది. తాండూర్ పట్టణంలో మహిళలకు దాదాపు రూ.15 కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరిగింది. రెండేళ్ళ పాలనలో మున్సిపల్ ను చక్కబెట్టడం జరిగింది,దయచేసి ఆలోచించి, అభివృద్ధి కి, కాంగ్రెస్ కి ఓటు వేయాలని కోరుతున్నాను.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పట్టణ నాయకులు, ఇంచార్జిలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మార్చి నాటికి మరో 500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరగాలి.

**● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**● ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ద ప్రాతిపదికన కల్పించాలి**

**● సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట సాగు తదితర**

**● అంశాల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 06( సమయం న్యూస్). :** మార్చి 2026 నాటికి మరో 500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆయిల్ ఫామ్ పంట సాగు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు నూతనంగా మనం 525 ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు చేశామని అన్నారు. మార్చి నాటికి మరో 500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు పూర్తి చేయాలని, దీనికి తగిన విధంగా డ్రిప్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోని లక్ష్యం చేరుకోవాలని అన్నారు . 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన విస్తరణ అధికారి,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ లు,డ్రిప్ సిబ్బంది కి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలి...

**● సహాయ కార్మిక అధికారి కే. హేమలత**

**పెద్దపల్లి, ఫిబ్రవరి -06:( సమయం న్యూస్) :** పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం -2013 ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని సహాయ కార్మిక అధికారి కే. హేమలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేటు, సంఘటిత అసంఘటిత రంగాలల్లో పని చేస్తున్నటువంటి మహిళలపై పని ప్రదేశాలల్లో లైంగిక వేదింపుల నివారణ కొరకు 10 మంది, అంతకు మించి పని చేస్తున్న అన్ని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, దుకాణ సముదాయాల లో చట్ట ప్రకారం అంతర్గత పిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం, కమిటీ ఏర్పాటు చేసి అట్టి కమిటీ సభ్యుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ http://shebox. tgwdcw.in నందు నమోదు చేయవలెను, లేనియెడల సంబంధిత సంస్థ యాజమాన్యానికి చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సమయం


# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు

**మొయినాబాద్ ఫిబ్రవరి6( సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని మోయినాబాద్ మున్సిపాలిటీలో 5, 6, 7, 8 అజీజ్‌నగర్ వార్డులలో నిర్వహించిన రోడ్‌షో మరియు గడపగడప ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చిందా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు 420 హామీలు ఇచ్చి, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు ఆనాడు ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ గారేనని, రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ గారి ప్రభుత్వమే రానుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ, అరిచేతిలో స్వర్గాన్ని చూపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, అవస్థలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిస్తూ, కేసీఆర్ గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ మున్సిపాలిటీలో భారీ విజయాన్ని సాధిస్తామని సబితా ఇంద్రారెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం సభ హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకేర్త్.



**భూపాల పల్లి ఫిబ్రవరి6( సమయం న్యూస్) :** శుక్రవారం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్య సంస్థల్లో ఆహార భద్రతాభాధికారి తనిఖీ



**భూపాల పల్లి ఫిబ్రవరి6( సమయ్దం న్యూస్). :** భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వరుణ్ రెడ్డి పర్యటించి జడ్పిపిఎస్, ఎంపీపీఎస్, కెజిబివి ప్రభుత్వ పాఠశాలలు మరియు బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లను ఆకస్మికంగా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, హాస్టళ్లలో ఆహారం తయారు చేసే సిబ్బందికి ఆహార భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఆహార తయారీ సమయంలో తప్పనిసరిగా హెడ్‌క్యాప్స్, గ్లోవ్స్ ధరించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే, ఆహారాన్ని నిర్వహించే సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య రికార్డులను నిర్వహించాలన్నారు. పిల్లల ఆరోగ్యం అత్యంత కీలకమని, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఆహార భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వరుణ్ రెడ్డి తెలిపారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: ఎస్సై వెంకటేశ్వర్లు.

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు



**నారాయణపేట, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు నరసింహ, రవి లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు నారాయణపేట పాత బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు నరసింహ అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

--- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో టీజీ ఎంఐఎస్ డీసీ ఏజెన్సీ చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ. 34 కోట్ల తో చేపట్టిన 150 పడకల మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆ తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు 90 శాతం పనులు పూర్తయిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ. 8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను నెల లోపు పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. అనంతరం రూ. 26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/ జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ. 40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మదర్ చైల్డ్ హాస్పిటల్) నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. కాలేజీలో రెండు బ్లాకులలో నిర్మాణంలో ఉన్న స్టడీ హాల్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం చుట్టూ కూడా ప్రహరీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఐఎస్ డీసీ ఈ ఈ వేణు గోపాల్, చేనేత జౌళి శాఖ అధికారి సాయిబాబా, ఏ. ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల పనులు మే మొదటి వారం పూర్తి చేయండి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల పల్లి ఫిబ్రవరి6( సమయం న్యూస్).:** మే మొదటి వారం వరకు సరస్వతి అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో దేవాలయం, సరస్వతి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పిఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాలు నిర్వహణకు ప్రభుత్వం 30 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తికి నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇంకా మూడు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత ను గమనించి పనులు పూర్తి చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చారని, అంత్య పుష్కరాలకు దాదాపు 60 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పనుల పురోగతి పై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కుదురుపల్లి - బీరసాగర్ రహదారి నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని తెలిపారు. సిరొంచం నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి, వాహన పార్కింగ్ ఎర్పాటు కు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. టెంట్ సిటీ, పార్కింగ్, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్ జనరేటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలని ఈఓ ను ఆదేశించారు. స్వామి దర్శనానికి భక్తులు రద్దీ లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంచనా ప్రతిపాదనల్లో మార్పులు ఉంటే రెండు రోజుల్లో ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సత్వరం పనులు ప్రారంభించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నోడల్ అధికారిగా ఉంటారని తెలి పారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ధార్మిక సలహాదారుడు గోవింద హరి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, పిఆర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాదాయశాఖ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.





# తార్నాక డివిజన్‌లో రూ.57 లక్షలతో నూతన రోడ్ల ప్రారంభం.

● అభివృద్ధి పనులు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందిస్తాయి :

● డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి...

**తార్నాక ఫిబ్రవరి6( సమయ్దం న్యూస్) :** హైదరాబాద్, ఫిబ్రవరి 6: గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలోని తార్నాక డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గాను చేపట్టిన నూతన రోడ్డు నిర్మాణ పనులను నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మొత్తం రూ. 57 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోకుల్ నగర్ కాలనీలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో, నాగార్జున నగర్ స్ట్రీట్ నెంబర్--4లో రూ. 10 లక్షలతో, అలాగే క్యాంప్ సిక్స్ తిప్పుకా మజీద్ పరిసర ప్రాంతాల్లో రూ. 17 లక్షలతో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు, "నగరాభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తార్నాక డివిజన్‌లో పాతబడిన రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చాం. ఈ పనులు పూర్తయ్యాక స్థానికుల జీవన ప్రమాణం మరింత మెరుగవుతుంది" అని పేర్కొన్నారు. అదేవిధంగా, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అవగాహనతోనే నిర్మూలన

- ముషీరాబాద్లో 'స్పర్శ్' కార్యక్రమం
- కుష్ఠు లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు

**ముషీరాబాద్, ఫిబ్రవరి 6 :** ముషీరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'స్పర్శ్' కుష్ఠు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. ఎం. మనోజ్ రెడ్డి, వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించగా, డీపీఎంఓ ప్రసాద్, ఏఎన్ఎం విజయ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని తెలిపారు. కుష్ఠు వ్యాధిపై ఉన్న అపోహలు, సామాజిక వివక్షను తొలగించడమే ఈ 'స్పర్శ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. అనంతరం డీపీఎంఓ ప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద ప్రభుత్వం ఉచితంగా ఎండీటీ (వీణు) మందులను అందిస్తున్నదని, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. కుష్ఠు వ్యాధిపై భయపడాల్సిన అవసరం లేదని, అవగాహనతోనే నిర్మూలన సాధ్యమని అన్నారు. ఏఎన్ఎం విజయ మాట్లాడుతూ.. చర్మంపై మచ్చలు, భావన కోల్పోవడం, గడ్డలు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అలాగే వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా మానవత్వంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కుష్ఠు వ్యాధిపై అవగాహన పెంచుకున్నారు. చివరగా Leprosy is Curableఅనే సందేశాన్ని అందరికీ చేరవేశారు.



# నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** ఏపీఎంలు, సీసీలు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెర్ప్ వింగ్ కు సంబంధించిన డిపిఎం, ఏపీఓ, సీసీలతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...ఏపీవోలు, సీసీలు తమ తమ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివో, ఎస్ ఎస్ జి ల గ్రేడింగ్ ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. నెలకోసారి చేసే పని పట్ల చిత్తశుద్ధి లేకపోతే ఎలాగని సీసీలపై అసహనం వ్యక్తం చేశారు. సీసీలపై ఏపీఎంల అజమాయిషి ఉ ండటం లేదన్నారు.టార్గెట్లను 100% పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీల విషయంలోనూ అందరి పనితీరు సంతృప్తిగా లేదన్నారు.మద్దూరు,కోస్గి సీసీలు వెంటనే టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల సీసీలు తమకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్ళీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండరాదని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ మొగులప్ప, డిపిఎంలు ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

- మొయినాబాద్ మున్సిపాలిటీ లోనీ చిన్న షాపూర్ వార్డులో
- గడప గడప ప్రచారంలో భాగంగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి తో పాటుగా
- పాల్గొన్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్
- పలు వార్డులలో ఎన్నికల ప్రచారం
- హాజరైన గౌరవ శ్రీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**చేవెళ్ల ,ఫిబ్రవరి 6 ( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ లి మొయి నాబాద్ మున్సిపల్ పరిధిలో చిన్న షాపూర్ వార్డు లలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీలోని పలు వార్డు లలో వారు విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఓట్లు అభ్య ర్థించారు.వార్డులలోని ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రజల సమ స్యలను అడిగి , కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే అభ్య ర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఆయా వార్డు లలో లిచిన్న షాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి బొక్క మాధవి 'చే యి' గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారి టీతో గెలిపిం చాలని ఆయన ప్రజలను కోరారు. వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను తాము తీసుకుంటామని భరోసా ఇ చ్చారు. కార్యక్రమం మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య గారు, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి , షాబాద్ దర్శన్ , మహేం దర్ రెడ్డి , కృష్ణ రెడ్డి , బాల కృష్ణ రెడ్డి , గణేష్ గౌడ్ , కిరణ్ , వెంకట్ రెడ్డి , విఠల్ యాదవ్ , మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్ , ముఖ్య కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లీ మున్సిపాలిటీ పలు వార్డుల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

- నిర్వహించిన చేవెళ్ళ మాజీ ఎంపీ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి మరియు చేవెళ్ళ నియోజక వర్గం
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ...



**చేవెళ్ల ఫిబ్రవరి 06:( సమయం న్యూస్) :** శంకర్ పల్లీ మున్సి పాలిటీ 11వ ,2 వ 6 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి -- 11వ వార్డు ఫైముద బేగం ఎ/శీ షమీ , 6 వ దుర్గం వాణి వెంకటేష్ , మరియు 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంధ్యారాణి అశోక్ కుమార్ గార్లను భారీ మెజారి టీతో గెలిపించాలని కోరుతూ లిచేవెళ్ళ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మరియు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ లి లిశంకర్ పల్లి ఇంచార్జ్ గా శ్రీమతి బొంతు శ్రీదేవి లి విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా భీమ్ భరత్ గారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాన్యుల పక్షాన నిలబడి పనిచేస్తోం దని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందిం చడమే పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు...ఈ సందర్భ ంగా భీమ్ భరత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షే మమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపే నిజమైన ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. చేవెళ్ళ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని, అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మెజారిటీతో గెలిపించి, వార్డుల అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో శంకర్ పల్లీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.ఈ కార్యక్ర మంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి, సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి , రాష్ట్ర మైనార్టీ నాయకులు అశ్వాక్ అలీ పటేల్, సయ్యద్ వసీం, సమీర్ , షారు , ఉప సర్పంచ్ ఇంద్ర రెడ్డి , సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి , మున్సిపల్ నాయకులు , పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, మైనార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు...

# ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ ఫిబ్రవరి6 ( సమయం న్యూస్). :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమ కొం డ జిల్లాకు సంబంధించి ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శు క్రవారం పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల చేపట్టే సాధారణ తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ( ఈవీఎంల)ను పోలీస్ భద్రత, సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ గోదాంలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు వేసి ఉన్న సీళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఉన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ సందర్బంగా ట్రాఫిక్ మళ్లింపు.

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS.



**వికారాబాద్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** నేడు (శనివారం, ఫిబ్రవరి 7 రోజున) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను పురస్కరించుకొని దోమ మండల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు.సభకు వచ్చే రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఉదయం 9:00 నుండి రాత్రి 7:00 గంటల వరకు తిమ్మాయపల్లి - ఊట్పల్లి మీదుగా పరిగికి వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో దోమ నుండి పరిగి మరియు గడిసింగపూర్ వైపు వెళ్లే ప్రయాణికులు బాస్ పల్లి, బొంపల్లి మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా, భద్రతా కారణాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి వాహనదారులు మరియు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది. పరిగి నుండి దోమ వెళ్లే వారు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని ఎస్పీ కోరడం జరిగింది.

# గాంధీ విగ్రహం ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్ట్



**రాయపోలు, ఫిబ్రవరి 6:**మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తొగుట సీఐ లతీఫ్ శుక్రవారం తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు.రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన శ్రీరామ్ సురేష్ (25), రాగి రాము (28) ఇద్దరూ కలిసి ఇటీవల రాంసాగర్‌లో నిర్వహించిన సర్కస్‌ను చూడటానికి వెళ్లారు. సర్కస్ చూసిన అనంతరం మద్యం సేవించి 3 తారికి రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రాము అక్కడ ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని చూపిస్తూ, “ఇక్కడ గాంధీ విగ్రహం స్థానంలో వేరే విగ్రహం ఉంటే బాగుంటుంది” అని సురేష్‌తో వ్యాఖ్యానించాడని చెప్పారు.రాము మాటలకు రెచ్చిపోయిన సురేష్ అక్కడే ఉన్న రాయితో గాంధీ విగ్రహంపై కొట్టగా, విగ్రహం తల భాగం విరిగి వంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న రాయపోల్ ఎస్సై మానస, నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం నిందితులైన రాము, సురేష్‌లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారని పేర్కొన్నారు.వారి వద్ద నుంచిఇూా 24ఇాఖ 6438 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ లతీఫ్ వెల్లడించారు. ప్రజా ఆస్తిని ధ్వంసం చేయడం, జాతీయ నాయకుడి విగ్రహాన్ని అవమానించడం వంటి చర్యలను సహించేది లేదని,చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రెండో వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాణిశ్రీ మధు యాదవ్ ఇంటింటి ప్రచారం



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ లో డోర్ టూ డోర్ ప్రచారంలో బీసీ కమిటీ హాల్ ముదిరాజ్ భవన్ గ్రంథాలయం వాటఆర్ ట్యాంక్ భాగంగా మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి ఆర్ వాణిశ్రీ మధు యాదవ్, మరియు ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, కోట్ల యాదగిరి, మైపాల్ రెడ్డి, కొడంగల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ భీములు, హుస్నాబాద్ హనుమంతు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఢిల్లీ కి బయలు దేరిన వికారాబాద్ జిల్లా బాల ఒగ్గులు




**వికారాబాద్,ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** ఢిల్లీలోని జాతీయ నాటక విద్యాలయంలో ఒగ్గుడోలు ప్రదర్శన కు వికారాబాద్ జిల్లా ఒగ్గు కళాకారులకు అరుదైన అవకాశం లభించింది.ఈ నెల 10తేదీ నుండి 14తేదీ వరకు బాల సంఘం కార్యక్రమంలో 18 సంవత్సరాల లోపు బాల ఒగ్గులు తెలంగాణ నుండి 20మందికి అవకాశం రాగ వికారాబాద్ జిల్లా లోని బొంరాస్ పెట్,దౌల్తాబాద్,కొడంగల్,యాలాల,తాండూర్ మండలల నుండి మొత్తం 9మంది బాల ఒగ్గులు ప్రదర్శన ఇవ్వనున్నారు.కుంట సదయ్య ఆధ్వర్యంలో టీం లిడార్ నాందార్ పూర్ గ్రామం శ్రీ మల్లికార్జున ఒగ్గుకళా సేవా సమితి,ప్రధానకార్యదర్శి సందం శివ కుమార్ తో కలిసి నవీన్,అరవింద్, భాను,నరేందర్,ప్రశాంత్,భార్గవ్,నరేష్,శుశాంత్ బాల ఒగ్గులు 6తేదీ సాయంత్రం ఢిల్లీ కి బయలు దేరారు.8తేదీ నుండి రిహార్సల్స్ ఉంటాయి 10తేదీ నుండి ప్రదర్శన ఇవ్వనున్నాము అని కుంట సదయ్య,సందం శివ కుమార్ తెలిపారు.

# దేశీ విత్తనాల పండుగను జయప్రదం చేద్దాం.

● హరిత విప్లవ మండలి సభ్యులు వార్ల మల్లేశం



**కోస్గి మున్సిపల్(మం)ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** అంతరించిపోతున్న అరుదైన దేశి విత్తనాల పై అవగాహన పొందటంతో పాటు వాటిని సంరక్షించుకోవడం కోసం ఏర్పాటు చేసిన రెండవ దేశి విత్తన పండుగను జయప్రదం చేయాలని హరిత విప్లవ మండలి సభ్యులు వార్ల మల్లేశం తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సాంప్ర దాయ విత్తనాలను కాపాడుకోవడంలో భాగం గా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజులపాటు భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ మరియు హరిత విప్లవమండలి సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి గ్రామ ఎర్త్ సెంటర్లో ఈ ప్రదర్శన కొనసాగుతుందని అన్నారు. దేశంలోని 20 రాష్ట్రాల నుండి రైతులు ఆదివాసీలు, విత్తన సంరక్షకులు, పర్యావరణ వెత్తలు ఈ కార్యక్రమలో పాల్గొంటున్నారని నిపుణులచే చర్చలు, సెమినార్లు వర్కుషాపు లు కూడా ఉంటాయని పర్యావరణ అనుకూల ఉత్పత్తుల విక్రయాలు కూడా ఉంటాయని ఇందుకోసం 70కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేయబడడుతున్నాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను పెంపోందిచే నిమిత్తం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు అందరూ హాజరు కావచ్చని తెలిపారు. వివరాలకు 9441565991 ను సంప్రదించాలని సూచించారు.

# పాత తాండూరులో (13, 14,15 వార్డుల) స్ట్రీట్ కార్నర్ సమావేశం

● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

● రాజు గౌడ్ తో కలిసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు





**మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాటలు విని మళ్ళీ మోసపోకండిఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది.ఆసరా పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచారా..మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు..ఇచ్చారా..కల్యాణలక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామన్నారు.. ఇచ్చారు..??ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా..??గతంలో పెళ్లి జరిగిన నెల రోజులలో కల్యాణలక్ష్మీ చెక్కులను ఇచ్చేవారం.ఇప్పుడు పెళ్లి జరిగి పిల్లలు పుట్టిన తరువాత కూడా చెక్కులు రావడం లేదు.రైల్వే బ్రిడ్జికి నేను రూ.74 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించాను..నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రజలతో ఆడుకుంటోంది.పాత తాండూరు ప్రజల కోసం బస్తీదవాఖానా కట్టించాను.ఇప్పుడు అక్కడ వైద్యులు ఉంటున్నారా..మందులు దొరుకుతున్నాయా..?రెండేళ్లుగా పాతతాండూరు అభివృద్ధిని కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్టించుకోలేదు.ఇప్పుడు మునిసిపల్ ఎన్నికల కొరకు పచ్చి అబద్దాలు ఆడుతున్నాడు.కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..జై తెలంగాణశోభారాణి అక్క, యువనాయకుడు సురేష్, అబ్రార్ లాలా సతీమణి నజియాను భారీ మెజార్టీతో గెలిపించండి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.

# బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ స్వర్గీయ ప్రవీణ్ పటేల్ దిన కర్మ

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు, మున్సిపల్, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ స్వర్గీయ ప్రవీణ్ పటేల్ దిన కర్మ సందర్భంగా శుక్రవారం తాండూరు పట్టణంలోని భద్రప్ప చౌక్‌లో వీరశైవ యువదళం మరియు ప్రవీణ్ పటేల్ మిత్రబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి అతిథిగా హాజరై, ముందుగా స్వర్గీయ ప్రవీణ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రవీణ్ పటేల్ సేవ కార్యక్రమాలు ఎప్పుడూ ముందుండేవారని, ఆయన మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వీరశైవ యువదళ సభ్యులు, ప్రవీణ్ పటేల్ మిత్రులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2025- 26 నారాయణపేట్ అసెంబ్లీ నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు

● జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నారాయణపేట

**నారాయణపేట, ఫిబ్రవరి,06(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చే తలంపుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ సెకండ్ ఎడిషన్ 2025-2026 నారాయణపేట్అసెంబ్లీ కాన్టెన్సీ లెవెల్ తేది : 07-02-2026 శుక్రవారం ఖో ఖో, కబడ్డీ,వాలీబాల్, మొదలగు జట్టు ఆటలు నిర్వహించబడును,. కావున నారాయణపేట్, నారాయణపేట్ అర్బన్ , దామరగిద్ద , ధన్వాడ , మరికల్ మరియు కోయిల్ కొండ మండల స్థాయిలో సెలెక్ట్ కాబడిన క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు మరియు సీఎం కప్ రిజిస్ట్రేషన్ పత్రంతో తేదీ : నేడు (శనివారం) ఉదయం 9 గంటల వరకు జిల్లా పరిషత్ హైస్కూల్ కీడా ప్రాంగణం మరికల్ దగ్గరికి చేరుకోగలరని టోర్నమెంట్ కన్వీనర్ మీర్జా కరీముల్లా ఎంఈఓ మరికల్ మరియు క్రీడల ఇన్చార్జి రవికుమార్ పిడి లకు తెలియజే శారు.జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నారాయణపేట.

# కాంగ్రెస్‌లోకి వలసల జోరు --బీఆర్ఎస్, బీజేపీ కి భారీ షాక్

● అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలుకుతున్న పట్టణ ప్రజలు...

● చైతన్య క్లబ్ సభ్యుల చేరికలతో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది..

● 12 వార్డుల్లో భారీ మెజార్టీతో గెలిచి వర్ధన్నపేట మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా కాంగ్రెస్ ముందుకు సాగుతోంది

● ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు..



**వర్ధన్నపేట ఫిబ్రవరి6( సమయం న్యూస్) :** టీపీసీసీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు గారి ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చైతన్య క్లబ్ మాజీ చైర్మన్ ఉ కబడ్డీ జోనల్ అధ్యక్షుడు ఎం.డి. షబ్బీర్, మాజీ ఉప సర్పంచ్ కుమారస్వామి, ఎం.డి. అక్బర్, మహమ్మద్ రఫీ, గుడిదల అరుణ్, ఆనందం, రామకృష్ణ, సాత్విక్, ఆసిఫ్ తదితరులతో పాటు సుమారు 50 మంది సభ్యులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేసే పార్టీ అని, ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందని తెలిపారు. అదే నమ్మకంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.వర్ధన్నపేట పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, క్రీడలకు ప్రోత్సాహం, మహిళలు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని అన్నారు.చైతన్య క్లబ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వారి అనుభవం, సేవాభావం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, వారందరూ పార్టీతో కలిసి ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వర్ధన్నపేటలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో వర్ధన్నపేటను రాష్ట్రానికే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఈగ దామోదర్, బెజ్జం పాపరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఊపందుకున్న రైలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు

● ప్రస్తుత బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు మంజూరు.

● తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో రూ.5,454 కోట్లు కేటాయింపు.

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 6( సమయం న్యూస్) :** పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం విస్తరిస్తున్న పట్టణ కేంద్రాలు మరియు వ్యూహాత్మక స్థానంతో ఆర్థిక వృద్ధి మరియు చలనశీలతకు మద్దతు ఇవ్వడానికి పటిష్టమైన రైల్వే అనుసంధానంపై ఎక్కువగా ఆధార పడింది. 2014 తర్వాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం నిరంతరం తగినంత బడ్జెట్ కేటాయింపులను అందుకుంటోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పటికంటే ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు సగటు వార్షిక రైల్వే బడ్జెట్ కేటాయింపు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో పెరిగి ₹ 5454 కోట్లకు చేరుకుంది. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వార్షిక సగటు బడ్జెట్ రూ. 886 కోట్లతో పోలిస్తే ఇది మెరుగైన కేటాయింపు. ఈ మెరుగైన బడ్జెట్ మద్దతు భారతీయ రైల్వేలు తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనను గణనీయంగా పెంచడానికి వీలు కల్పించింది. 2014 నుండి, రాష్ట్రంలో 900 కిలోమీటర్లకు పైగా నూతన రైల్వే ట్రాక్‌లు నిర్మించబడ్డాయి. విద్యుదీకరణ కూడా వేగంగా అభివృద్ధి చెందింది, 2014 నుండి 1,115 కిలోమీటర్లు విద్యుదీకరించబడి, దీనితో తెలంగాణ 100 శాతం విద్యుదీకరించిన రాష్ట్రంగా మార్చింది. 2014 నుండి తెలంగాణలో అనేక ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా ప్రారంభమయ్యాయి, ప్రాంతీయ అనుసంధానాన్ని మరియు సామర్థ్యాన్ని బలోపేతం చేస్తున్నాయి. వీటిలో పెద్దపల్లి--నిజామాబాద్, జగ్గయ్యపేట--జాన్‌పహాడ్, అక్కన్న పేట్-మెదక్ మరియు భద్రాచలం రోడ్--సత్తుపల్లి వంటి నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులు గతంలో వెనుకబడిన ప్రాంతాలను రైలు నెట్‌వర్క్‌కు అనుసంధానించాయి. సికింద్రాబాద్--మహబూబ్‌నగర్ డబ్లింగ్ వంటి సామర్థ్య పెంపు పనులు, కాజీపేట-బల్హార్షా మరియు కాజీపేట-విజయవాడ మధ్య మూడవ లైన్ పనులు పూర్తి కావస్తున్నాయి మరియు ఇవి రద్దీగా ఉండే మార్గాలలో రద్దీని తగ్గిస్తాయి. ఎం. ఎం. టీ.ఎస్ రెండవ దశ ప్రారంభం హైదరాబాద్ ప్రాంతంలో సబర్బన్ రైలు అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తూ రోజువారీ ప్రయాణికులకు నమ్మకమైన మరియు అందుబాటు ధరల్లో ప్రయాణ ఎంపికను అందిస్తుంది. కాజీపేటలో రూ. 521 కోట్ల వ్యయంతో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు పనులు కూడా అత్యాధునిక సౌకర్యాలతో పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఈ ఆధునిక తయారీ యూనిట్ కోచ్‌లు, రైలు సెట్‌లు వంటి బహుళ రకాల రోలింగ్ స్టాక్‌ల ఉత్పత్తికి అనువైనది.స్టేషన్ల పునరాభివృద్ధి అనేది తెలంగాణ రైల్వే ఆధునీకరణకు కనిపించే నిదర్శనం. అమృత్ స్టేషన్ పథకం కింద మొత్తం 40 స్టేషన్లను ₹2015 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలు, మెరుగైన స్టేషన్ ప్రాంగణాలు, సీనియర్ సిటిజన్లు మరియు దివ్యాంగులకు మెరుగైన అందుబాటుగా మరియు పరిశుభ్రమైన, మరింత వ్యవస్థీకృత స్టేషన్ వాతావరణాలపై దృష్టి సారించిన అభివృద్ధి అంశాలు. గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ స్టేషన్ల పునరాభివృద్ధి లో కీలకమైన బేగంపేట, కరీంనగర్ మరియు వరంగల్‌తో సహా తెలంగాణలోని మూడు పునరాభివృద్ధి స్టేషన్లను ప్రారంభించారు. వీటిలో కొత్తగా అభివృద్ధి చేయబడిన చెర్లపల్లి టెర్మినల్ స్టేషన్ కూడా ఉంది . సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ వంటి ప్రధాన స్టేషన్లు కూడా దశలవారీగా పునరాభివృద్ధి చేపట్టబడుతున్నాయి. ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొని వస్తు అంతరాయం లేని రైలు కార్యకలాపాలను పొందుపరుస్తాయి.

2014 తరువాత రైల్వే సంస్కరణలలో భద్రత ముఖ్య అంశంగా కొనసాగుతోంది. తెలంగాణలో, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన కవచ్ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను 627 కిలో మీటర్లమేర ఏర్పాటు చేశారు. ఇంకా 1,242 కిలోమీటర్లకు కవచ్ 4.0 మంజూరు చేయబడింది. 410 కిలోమీటర్లకు సంబంధించిన పనులు లేదా టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ ప్రయత్నాలకు అనుబంధంగా, 2014 నుండి 499 రైలు ఫ్లైఓవర్లు మరియు అండర్-బ్రిడ్జిలు నిర్మించబడ్డాయి, లెవల్ క్రాసింగ్‌లను గణనీయంగా తగ్గించబడ్డాయి మరియు రైలు ప్రయాణికులు మరియు రోడ్డు వినియోగదారులకు భద్రతను మెరుగుపరిచాయి. రాష్ట్రంలో 5 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిర్వహణతో ఆధునిక రైలు సేవలు విస్తరించాయి. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాలు మరియు తొమ్మిది ప్రత్యేక స్టాప్‌లను కవర్ చేసి, వేగవంతమైన ప్రయాణం, మెరుగైన సౌకర్యం మరియు ఆధునిక ఆన్‌బోర్డ్ సేవలను అందిస్తున్నాయి. రాష్ట్రంలో 8 జిల్లాలను మరియు 11స్టేషన్లను కలుపుతూ అదనంగా మరో మూడు జతల అమృత్ భారత్ రైళ్లు నడుస్తూ ఇవి ప్రయాణికులకు సరసమైన ప్రయాణ సాధనాన్ని అందిస్తున్నాయి.

ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులలో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపుల పరంగా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. దీనితో పాటు, తెలంగాణ రాజధాని నగరాన్ని కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు, తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై మరియు వాణిజ్య మరియు విద్యా కేంద్రమైన పూణేతో అనుసంధానించే మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రకటించడమైనది. ఇది ఆర్థిక వ్యవస్థను పెంచడంలో సహాయపడుతుంది మరియు హైదరాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్లకు కేంద్రంగా మారుతుంది. ఈ నగరాల మధ్య సాంకేతికత, ప్రతిభ మరియు వాణిజ్యాన్ని పంచుకోవడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ నిరంతర నిబద్ధత అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి, చలనశీలతను మెరుగుపరచడానికి మరియు అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రంగా తెలంగాణ వృద్ధికి మద్దతు ఇస్తుంది.

# ఇందిరమ్మ ఇళ్ళ బేస్ మెంట్ లు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ,

● డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అధికారులతో

● సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఫిబ్రవరి-06 ( సమయం న్యూస్) :** ఫిబ్రవరి 28 నాటికి ఇందిరమ్మ ఇళ్ళ బేస్ మెంట్ లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి , డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ఆర్‌డబీ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇతర శాఖల ద్వారా పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసుకొని హౌసింగ్ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం రెండు శాఖల అధికారులు కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి వివరాలను ఫిబ్రవరి 13 లోపు పీడీ హౌసింగ్ కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.బేస్ మెంట్ లు నిర్మాణం చేయని ఇందిరమ్మ ఇండ్లను ఫిబ్రవరి 28 నాటికి రద్దు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నరేగా క్రింద 90 రోజుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఇందిరమ్మ ఇండ్ల పనులు నరేగా క్రింద నమోదు అయ్యేలా సంబంధిత ఎంపీడీవో, ఇతర మండల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసిన వాటికి పేమెంట్ లు పూర్తి చేయాలని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఈ ఈ ఆర్ డబి భావ్ సింగ్, ఎస్.ఈ.గంగాధర్, ఈ ఈ. శంకరయ్య,సంబంధిత హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత్ డామినెన్స్

## వరల్డ్‌కప్‌లలో భారత్ ఆడిన మ్యాచ్‌లు 38

## కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓటమి

**2016 నుంచి అండర్-19 వరల్డ్‌కప్‌లలో భారత యువ జట్టు చూపిస్తున్న ప్రదర్శన ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ కాలంలో భారత్ ఆడిన మ్యాచ్‌ల సంఖ్య, సాధించిన విజయాలు చూస్తే.. యువ క్రికెట్‌లో టీమిండియా ఎంత బలంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. నిలకడ, లోతైన బ్యాటింగ్ లైనప్, క్రమశిక్షణతో కూడిన బౌలింగ్ దళం భారత్‌ను ఇతర జట్ల కంటే ముందుకు తీసుకెళ్తోంది.**

### 92 శాతం విజయాలు..



2016 నుంచి ఇప్పటివరకు జరిగిన అండర్-19 వరల్డ్‌కప్‌లలో భారత్ మొత్తం 38 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఏకంగా 35 మ్యాచ్‌లలో విజయం సాధించి.. అద్భుత రికార్డు నెలకొల్పింది. కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓటమిని చవిచూసింది. ఆ మూడు పరాజయాలు కూడా లీగ్ లేదా నాకౌట్ దశల్లో కాకుండా.. నేరుగా ఫైనల్ మ్యాచ్‌ల్లో ఉండడం గమనార్హం. 2016, 2020, 2024 అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్స్‌లో భారత్ ఓటమిని ఎదుర్కొంది. అయినప్పటికీ ఫైనల్ వరకు చేరుకోవడం, వరుసగా టైటిల్ పోరులో నిలవడం భారత యువ క్రికెట్ బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

అండర్-19 వరల్డ్‌కప్‌లలో భారత్ విజయం శాతం 92.1 శాతంగా ఉంది. వరల్డ్‌కప్ చరిత్రలో ఇది గొప్ప రికార్డుల్లో ఒకటి. మొత్తంగా చూస్తే.. 2016 నుంచి అండర్-19 వరల్డ్‌కప్‌లలో భారత్ యువ జట్టు ఆధిపత్యం అసాధారణం అనే చెప్పాలి. వరల్డ్‌కప్‌లలో ప్రతిసారి ఫైనల్స్ చేరడం, అధిక విజయ శాతం నమోదు చేయడం భారత క్రికెట్ వ్యవస్థ పటిష్టతకు నిదర్శనం. ఈ యువ ఆటగాళ్లే రానున్న రోజుల్లో సీనియర్ టీమిండియాకు వెన్నెముకగా మారతారనే నమ్మకం క్రికెట్ అభిమానుల్లో బలంగా ఉంది.

# వరల్డ్ క్రికెట్‌లో భారత్ సువర్ణాధ్యాయం





## రెండేళ్లలో ఐదు ఐసీసీ ట్రోఫీలు!

### ఐసీసీ ట్రోఫీలపై భారత్ సంపూర్ణ ఆధిపత్యం

**భారత క్రికెట్ మరోసారి ప్రపంచానికి తన శక్తిని చాటింది. సీనియర్ నుంచి అండర్-19 వరకూ.. పురుషులు, మహిళలు అన్ని విభాగాల్లో టీమిండియా అద్భుత విజయాలు సాధిస్తూ ఐసీసీ ట్రోఫీలపై సంపూర్ణ ఆధిపత్యాన్ని నెలకొల్పింది. ప్రస్తుతం భారత్ ఒకేసారి ఐదు ప్రధాన ఐసీసీ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకుని ప్రపంచ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించింది.**

పురుషుల విభాగంలో భారత్ 2024లో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌ను గెలుచుకుని పొట్టి ఫార్మాట్‌లో తన సత్తాను నిరూపించింది. ఆ తర్వాత 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా సొంతం చేసుకుని. వన్డే క్రికెట్‌లోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ రెండు విజయాలు భారత సీనియర్ జట్టు స్థిరత్వం, లోతైన బెంచ్ స్ట్రెంత్‌కు నిదర్శనంగా నిలిచాయి.

మహిళల క్రికెట్‌లోనూ భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్‌ను గెలుచుకుని తొలిసారి ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీని భారత మహిళల జట్టు అందుకుంది. అంతేకాదు, అదే ఏడాది జరిగిన మహిళల అండర్-19 వరల్డ్‌కప్‌లోనూ భారత్ విజేతగా నిలిచి యువ ప్రతిభలోనూ తన ఆధిపత్యాన్ని చాటింది.

యువ క్రికెట్‌లో భారత జట్టు ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. 2026లో జరిగిన పురుషుల అండర్-19 వరల్డ్‌కప్‌ను గెలుచుకుని భారత్ మరోసారి భవిష్యత్ క్రికెట్ తనదేనని నిరూపించింది. వరుసగా వస్తున్న యువ ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయికి సిద్ధంగా ఉండటం భారత క్రికెట్ వ్యవస్థ బలాన్ని చూపిస్తోంది.

ప్రస్తుతం భారత్ ఒకేసారి పురుషుల టీ20 వరల్డ్‌కప్ (2024), ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (2025), మహిళల వన్డే వరల్డ్‌కప్ (2025), మహిళల అండర్-19 వరల్డ్‌కప్ (2025), పురుషుల అండర్-19 వరల్డ్‌కప్ (2026) టైటిల్స్‌ను కలిగి ఉంది. ఇది ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే అరుదైన ఘనతగా నిలుస్తోంది. అన్ని స్థాయిల్లోనూ విజయాలు సాధిస్తూ.. భారత క్రికెట్ నిజంగా స్వర్ణయుగంలోకి అడుగుపెట్టిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# వైభవ్ సూర్యవంశీని బ్యాన్ చేయాలి



అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారత యువ సంచలనం, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ పేరు ప్రపంచ క్రికెట్‌లో ఇప్పుడు సంచలనంగా మారింది.

## ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు

### వరల్డ్‌కప్ ఫైనల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ

### 80 బంతుల్లో 15 సిక్సులు, 15 ఫోర్లతో 175 పరుగులు

ఇంగ్లాండ్‌తో జరిగిన 2026 వరల్డ్‌కప్ ఫైనల్‌లో 55 బంతుల్లోనే సెంచరీ బాదాడు. మొత్తంగా 80 బంతుల్లో 15 సిక్సులు, 15 ఫోర్లతో 175 పరుగులు చేశాడు. వైభవ్ అద్భుత ప్రదర్శనను జీర్ణించుకోలేని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్, ప్రముఖ కామెంటేటర్ నాసిర్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ ప్రభావాన్ని అరికట్టేందుకు సూర్యవంశీని క్రికెట్ నుంచే నిషేధించాలని డిమాండ్ చేశాడు. హుస్సేన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

నాసిర్ హుస్సేన్ మాట్లాడుతూ 'ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే బీసీసీఐ ప్రపంచ క్రికెట్‌ను నాశనం చేస్తోంది. భవిష్యత్తులో క్రికెట్‌లో నిజమైన స్పిరిట్ ఉండకపోవచ్చు. క్రికెట్‌కు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం ఉండకూడదు' అని వ్యాఖ్యానించాడు. గతంలో ఐసీసీపై బ్రిటన్ ప్రభావం ఉన్నప్పుడు దక్షిణాఫ్రికాను సుమారు 20 ఏళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరం పెట్టారని, జింబాబ్వేకు ఇంగ్లాండ్‌లో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌కు వీసాలు నిరాకరించారని గుర్తు చేశాడు. అవన్నీ మానవత్వం, ప్రపంచ సూత్రాల పేరుతో తీసుకున్న నిర్ణయాలేనని సమర్థించుకున్నాడు.

భారత్-పాకిస్తాన్ క్రికెట్ సంబంధాలపై కూడా నాసిర్ హుస్సేన్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'ఉగ్రవాదం పేరుతో పాకిస్తాన్‌పై భారత్ రాజకీయాన్ని క్రికెట్‌లోకి తెస్తోంది. ఇది పూర్తిగా హాస్యాస్పదం. ఆటకు ఇది పూర్తి విరుద్ధం' అంటూ బీసీసీఐని విమర్శించాడు. ఇక వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనపై అసహనం వ్యక్తం చేస్తూ 'ఇప్పుడు మా (ఇంగ్లాండ్) జట్టుపై 14 ఏళ్ల పిల్లాడు ఫైనల్‌లో వేగవంతమైన సెంచరీ చేశాడు. ఇది బీసీసీఐ ప్రభావాన్ని మరింత పెంచుతుంది. దీని వల్ల క్రికెట్ తప్పుదారి పడే ప్రమాదం ఉంది. బీసీసీఐ ప్రభావాన్ని అరికట్టేందుకు ఇతర దేశాలు ఈసీబీతో కలిసి రావాలి' అంటూ నాసిర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. హుస్సేన్ వ్యాఖ్యలపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. టీమిండియాపై హుస్సేన్ అక్కసు వెళ్లగక్కడం ఇదేం కొత్త కాదు కానీ.. బీసీసీఐపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది.




# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్..

## వరల్డ్ కప్‌కి స్టార్ బౌలర్ దూరం

### నేటి నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్..

### గాయంతో మెగా టోర్నీకి దూరమైన జోష్ హేజిల్‌వుడ్..

నేటి నుంచి ప్రారంభమయ్యే టీ20 వరల్డ్ కప్ కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ తగిలింది. కీలక ప్లేయర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ మెగా టోర్నమెంట్ కు పూర్తిగా దూరమయ్యాడు. దీంతో జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో ప్రస్తుతం ఎవరినీ భర్తీ చేయడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. గాయం నుంచి కోలుకుని టోర్నమెంట్ మధ్యలో జట్టులో చేరతాడు అనే ఆశలు ఉన్నప్పటికీ, తాజా మెడికల్ రిపోర్ట్స్ ఆ అవకాశాన్ని నిరాకరించాయి.

కాగా, ఈ విషయంపై సెలక్టర్ టోనీ డోడెమైడ్ మాట్లాడుతూ.. సూపర్- 8 దశ నాటికి హేజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడని మేం అనుకున్నాం.. కానీ తాజా పరిస్థితుల ప్రకారం అతడు కోలుకోవడానికి ఇంకా కొంత టైం పడుతుంది అన్నారు. అతడిని తొందరపెట్టి మైదానంలోకి దింపడం ప్రమాదకరం అని చెప్పారు. ప్రస్తుతం ఉన్న జట్టుతోనే ప్రారంభ మ్యాచ్‌లు ఆడగలం అనే నమ్మకం తమకు ఉందని పేర్కొన్నారు. అవసరం ఉంటే మాత్రమే రీప్లేస్‌మెంట్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని టోనీ డోడెమైడ్ తేల్చి చెప్పారు. ఇక, ఆస్ట్రేలియా జట్టు ఫిబ్రవరి 11వ తేదీన ఐర్లాండ్‌తో తమ తొలి మ్యాచ్‌ను ఆడనుంది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా తమ మొదటి నాలుగు మ్యాచ్‌లను శ్రీలంకలోని పల్లెకెలె, కొలంబో వేదికలలో ఆడనుంది.

అయితే, టీ20 ప్రపంచకప్ 2026 నేటి నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 7వ తేదీన అట్టహాసంగా స్టార్ట్ కానున్న ఈ మెగా టోర్నమెంట్, మార్చి 8వ తేదీన జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈసారి ప్రపంచకప్ టైటిల్ కోసం మొత్తం 20 జట్లు బరిలో ఉండగా, 55 మ్యాచ్‌లు జరగనున్నాయి.

# స్మృతి మంధానకు కోహ్లీ స్పెషల్ విషెస్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్?గా నిలవడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. అద్భుతమైన విజయం సాధించిన ఆర్సీబీ మహిళల జట్టుకు, మేనేజ్?మెంట్?కు విరాట్? శుభాకాంక్షలు తెలిపాడు. కెప్టెన్ స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టును చూసి గర్వపడాలని అన్నాడు. రెండోసారి ఛాంపియన్?గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారని అభినందించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్?స్టాగ్రామ్?లో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'రెండోసారి ఛాంపియన్?గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టు, మేనేజ్?మెంట్?కు శుభాకాంక్షలు. ఈ విజయానికి మీరు నిజమైన అర్హులు. ఈ అద్భుతమై క్షణాలను ఆస్వాదించండి' అని విరాట్ కోహ్లీ ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేస్తూ రాసుకొచ్చాడు. మహిళల జట్టు నెగ్గడంతో విరాట్ పోస్టు పెట్టడంపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్?లో తమ జట్టు కూడా ఇదే రిపీట్ చేయాలని ఆశిస్తున్నట్లు కామెంట్లు పెడుతున్నారు. ఈ ఫైనల్?లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన (87 పరుగులు, 41 బంతుల్లో) సూపర్ ఇన్నింగ్స్?తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే మంధాన జ్వరంతో బాధపడుతూనే ఈ మ్యాచ్?లో బరిలో దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ తెలిపాడు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ జట్టు కోసం బరిలో దిగడాన్ని ఆయన కొనియాడాడు. ఈ మేరకు మ్యాచ్ అనంతరం ప్రెస్?మీట్?లో రంగరాజన్ చెప్పాడు. 'ఫైనల్ మ్యాచ్?లో మంధాన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే ఈ మ్యాచ్?కు ముందు మంధాన తీవ్రమైన ఫ్లూతో బాధ పడుతోంది. చాలా అనారోగ్యంగా ఉంది. కానీ ఆ ప్రభావం మ్యాచ్ మీద పడలేదు. దీని గురించి నేను ఆమెతో మాట్లాడినప్పుడు, 'ప్రాబ్లమ్ ఏం లేదు, నేను ఆడతాను' అని చెప్పింది. గత ఏడాది కాలంగా ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయిత ఆమె ఈ రోజు ఆడిన ఇన్నింగ్స్‌ను వర్ణించడానికి మాత్రం నాకు మాటలు చాలడం లేదు. మంచి టైమింగ్?తో బ్యాటింగ్ చేసింది. వీలు చిక్కినప్పుడు ఎటాకింగ్ మోడ్?లోకీ మారింది. బ్యాటింగ్?లో ఆమె ఒక మేధావి. తన ఆటను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రంగరాజన్ పేర్కొన్నాడు. కాగా, గురువారం వడోదర వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్?తో జరిగిన డబ్ల్యూపీఎల్ ఫైనల్?లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఢిల్లీ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 4 వికెట్లు కోల్పోయి 19.4 ఓవర్లలో ఛేదించింది. స్మృతి మంధాన (87 పరుగులు), జార్జియా వోల్ (79 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. మంధానకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది.

# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.





## అర్జున్ కూతురు హీరోయిన్‌గా

# సీతాపయనం

### ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# మాదక ద్రవ్యాల ప్రభావంతో అల్లుకున్న యుఫోరియా

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో




కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.

# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియ-ల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# మున్సిపల్ విజయమే.. అసెంబ్లీకి పునాది

- కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు.. కమలాన్ని గెలిపించండి
- ఇందిరమ్మ ఇళ్లు కార్యకర్తలకే కట్టబెడుతున్నారు
- పెద్దపల్లి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి



**పెద్దపల్లి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే.. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలే పునాది కావాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 9వ వార్డు అభ్యర్థి బొల్లం అనిల్, 10వ వార్డు అభ్యర్థి ఇరుగురాల శ్యామల తరపున ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుందని గుజ్జుల అన్నారు. రోడ్లు, రేషన్ బియ్యం, ముద్ర రుణాలు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోందని గుర్తుచేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అంత్యోదయ సిద్ధాంతంతో చివరి పేదవాడికి కూడా సంక్షేమం అందేలా కృషి చేస్తోందని వివరించారు. అనేక మాయ మాటలు, హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు హామీల అమలును గాలికి వదిలేసిందని విమర్శించారు. మళ్లీ కాంగ్రెస్‌కే ఓటు వేస్తే, ప్రజలు తమవైపే ఉన్నారని భావించి హామీలను పూర్తిగా విస్మరిస్తారని హెచ్చరించారు. కేంద్రం నిధులతో నిర్మించే ఇళ్లను.. ఇందిరమ్మ కమిటీల పేరుతో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో 9, 10వ వార్డుల ప్రజలు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జంగా చక్రధర్ రెడ్డి, భూషణవేన శ్రీనివాస్ గౌడ్, దిలీప్, స్వతంత్ర కుమార్, బండ కరుణాకర్, నూనెటి వెంకటేష్ పాల్గొన్నారు.

# నిబంధనలు మీరితే.. చర్యలు తప్పవు



- ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలి
- ప్రలోభాలకు లొంగొద్దు.. స్వేచ్ఛగా ఎన్నుకోండి
- ఏర్పాట్లు పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం డీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో ఆయన సమావేశమయ్యారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, ఓటర్లు ఎలాంటి భయానికి, ఒత్తిడికి గురికాకుండా తమ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లొంగవద్దని, స్వేచ్ఛగా ఓటు వేసేలా పటిష్ట భద్రత కల్పిస్తున్నామని భరోసా ఇచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక కేంద్రాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బీ. రామ్ రెడ్డి, ఏసీపీ జీ. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం


- పోలింగ్ సిబ్బందికి దిశానిర్దేశం
- 10న జూనియర్ కాలేజీకి చేరుకోవాలి: కమిషనర్ ఆకుల వెంకటేష్
- పెద్దపల్లిలో 74 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** రాష్ట్ర మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీఓ), సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు (ఏపీఓ) విధులపై అవగాహన కల్పించారు. పోటీ చేసే అభ్యర్థుల ఏజెంట్లకు జారీ చేసిన గుర్తింపు కార్డులు ఉంటేనే లోపలికి అనుమతించాలని మాస్టర్ ట్రైనర్ సూచించారు. ఓటు వేసేందుకు వచ్చే వారికి ఓటింగ్ చిట్టితో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఓటరు చిట్టి లేకపోయినా, ఎపిక్ నంబర్ ఆధారంగా ఓటు వేయవచ్చని తెలిపారు. కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల కోసం పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానంలో డిస్పాచ్, రిసీవింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అంతా 10వ తేదీ ఉదయం అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పట్టణంలోని 36 వార్డులకు గాను 157 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఇందుకోసం 74 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని కమిషనర్ వివరించారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్ ద్వారా సిబ్బందిని తరలిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, కిరణ్, జేఏఓ నాగవేణి, రిటర్నింగ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ 'ఫ్లాగ్ మార్చ్'

- తూప్రాన్‌లో పోలీసుల కవాతు
- స్వేచ్ఛగా ఓటు వేయండి.. భద్రత మా బాధ్యత
- డీఎస్పీ నరేందర్ గౌడ్ భరోసా



**తూప్రాన్, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో పోలీసులు భారీ 'ఫ్లాగ్ మార్చ్' (కవాతు) నిర్వహించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవాతులో తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట సర్కిళ్ల సిఐలు, ఎస్సైలు మరియు భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ రోజున 24 గంటల పాటు పటిష్టమైన భద్రత కల్పిస్తామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ కవాతుతో ఓటర్లలో ధీమా పెరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలిశారు. పట్టణ కేంద్రంలోని 9వ వార్డు కోరండ్లపల్లెలో కౌన్సిలర్ అభ్యర్థి వీరవేణి నాగలక్ష్మి కొమురయ్య, 8వ వార్డు అభ్యర్థి జంజీరీకానీ సువర్ణ శ్రీనివాస్ పక్షాన మంత్రి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. పథకాల వివరణ ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో మంత్రి నేరుగా మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# రాజకీయ స్ఫూర్తితో యువత ఎదగాలి

పెద్దాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు ఘన సన్మానం

గెలుపొందిన కులస్తులకు ఆత్మీయ సత్కారం




**జూలపల్లి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు తమ కులం నుంచి వార్డు సభ్యులుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించారు. తీగల అశోక్, బుర్ర పద్మ మహేష్, రంగు రాజ్ కుమార్ చంద్రకళలను గౌడ సంఘం అధ్యక్షులు పల్లె రాములు, కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కులస్తులు మాట్లాడుతూ.. యువకులు రాజకీయ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలా శ్రీను, పనుగట్ల కనుకయ్య, బత్తిని సత్తయ్య, అమరగని లింగయ్య, ఉయ్యాలా వెంకటేశం, గుండు నరేష్, పురేళ్ళ నర్సయ్య, బుర్ర నర్సయ్య, మల్కాపురం సత్తయ్య, గున్నాల రాజు, తిరుపతి, నర్సయ్య, సంపత్, శ్రీకాంత్, లచ్చయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్ని పాదాలు.. శివయ్య బాటలో..

శ్రీశైల పాదయాత్రలో ఎనిమిదేళ్ల బాలుడు

భక్తిభావానికి ముగ్ధులైన గ్రామస్తులు

మల్లన్న దర్శనానికి 50 మందితో కలిసి పయనం



**దేవరకద్ర, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** శివయ్య పిలుపునకు వయసుతో పనిలేదని నిరూపించాడు ఓ ఎనిమిదేళ్ల బాలుడు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల నుంచి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధికి శుక్రవారం శివస్వాములు పాదయాత్ర ప్రారంభించారు. ఈ బృందంలో ఎనిమిదేళ్ల బాలుడు కూడా ఇరుముడి ధరించి పాదయాత్రకు సిద్ధమవడం విశేషం. అభినందన సుమారు 50 మంది స్వాములు శ్రీశైలం మల్లన్న దర్శనానికి కాలినడకన బయలుదేరగా, వారిలో ఈ చిన్నారి కూడా ఉత్సాహంగా అడుగులు వేశాడు. అంత చిన్న వయసులో కఠినమైన పాదయాత్రకు సిద్ధపడిన బాలుడి భక్తిని, సంకల్పాన్ని చూసి గ్రామస్తులు, తోటి స్వాములు అభినందించారు.

# మత్తు వీడితేనే.. మహోన్నత భవిష్యత్తు

లక్ష్యసాధనపైనే విద్యార్థులు దృష్టి పెట్టాలి

తూప్రాన్ ఎస్సై గంగరాజు హితవు




**తూప్రాన్, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారని తూప్రాన్ ఎస్సై గంగరాజు సూచించారు. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'యాంటీ డ్రగ్స్' (మత్తు పదార్థాల వ్యతిరేక) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. క్షణికానందానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. యువత పెడదోవ పట్టకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం వారిని పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ శివకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు

**కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి**

**బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి**



**దేవరకద్ర, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** ఎన్నికల సమయంలో కొందరు నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు వాటికి లొంగవద్దని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు వార్డుల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. పట్టణ కేంద్రంలోని స్టేషన్, కురువ గిరి, మినిగోని పల్లి, గోపులాపూర్, అంబేద్కర్ నగర్ వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వచ్చేవి కేంద్ర ప్రభుత్వ నిధులేనని స్పష్టం చేశారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎన్నికల ఇన్చార్జి రవికుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు శివశంకర్, దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, బీజేపీ ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరు.. భూత్పూర్‌లో జీఎంఆర్ జోరు

**విస్తృత ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**కాంగ్రెస్ గూటికి చేరిన పలువురు నాయకులు**



**దేవరకద్ర, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) విస్తృతంగా పర్యటించారు. షేర్ పల్లి, నర్సింగాపూర్, నర్సింగాపూర్ తండా, గోపులాపూర్ గ్రామాల్లో ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలే.. కాంగ్రెస్ ఆయుధం

**గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం**

**ప్రజా సంక్షేమమే మా అజెండా**

**బోథ్ ఇన్‌చార్జ్, కన్వీనర్‌కు ఘన సన్మానం**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలం.. కార్యకర్తలే ఆయుధమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండలంలోని ఆడే గజేందర్ నివాసంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ కన్వీనర్‌గా ఎన్నికైన జల్కే పాండురంగ్‌ను, పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌ను ఆడే గజేందర్, ఇతర నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులను కూడా ఈ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టం, నాయకుల సమన్వయమే పార్టీ విజయానికి పునాది అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మరింత దూకుడుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బేస్‌మెంట్ పూర్తి కాకుంటే.. ఇందిరమ్మ ఇళ్లు రద్దు!

- ఫిబ్రవరి 28లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- అధికారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డెడ్ లైన్
- మార్చి నాటికి పూర్తయితేనే.. ఏప్రిల్‌లో మరో విడత మంజూరు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఫిబ్రవరి 28 నాటికి బేస్‌మెంట్ స్థాయి పనులు పూర్తి చేయని ఇళ్లను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను హెచ్చరించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధి హామీ (నరేగా) కింద 90 రోజుల కూలీ నిధులు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల వివరాలను నరేగా కింద నమోదు చేసేలా ఎంపీడీవోలు, మండల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు.

## ఏప్రిల్‌లో మరో విడత..

వచ్చే ఏప్రిల్ నుంచి ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ లోపే ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఇళ్లను మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి నిధులు లేని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని సూచించారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చూడాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

## జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న విద్యుత్, డ్రైనేజీ, ఇతర పనులను పూర్తి చేసి.. సంబంధిత శాఖల అధికారులు ఫిబ్రవరి 13లోగా జాయింట్ ఇన్‌స్పెక్షన్ నివేదికను హౌసింగ్ పీడీకి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఈఈలు భావ్ సింగ్, గంగాధర్, శంకరయ్య మరియు ఇతర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 11న మున్సిపల్ పోలింగ్.. పబ్లిక్ హాలిడే

- ఓటర్ల సౌకర్యార్థం కలెక్టర్ కీలక నిర్ణయం
- ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు తప్పనిసరి
- బ్యాంకులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆఫీసులన్నీ బంద్
- 12, 13 తేదీల్లో కౌంటింగ్ కేంద్రాలకు లోకల్ హాలిడే



**గజ్వేల్, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** సిద్దిపేట జిల్లాలో జరగనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా ఈ నెల 11వ తేదీ (పోలింగ్ రోజు)న ప్రభుత్వం పబ్లిక్ హాలిడే ప్రకటించింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు ఈ సెలవు వర్తిస్తుంది. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు (ఘఋఅ ఎశీశ్రీఅఋఎ) మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ ప్రకారం ఈ మున్సిపాలిటీల పరిధిలోని బ్యాంకులు కూడా మూతపడనున్నాయి. పోలింగ్ నిర్వహణకు వినియోగించే భవనాలు, సంస్థలకు ముందు రోజైన 10వ తేదీన కూడా సెలవు ప్రకటించారు. అలాగే, ఓట్ల లెక్కింపు నిర్వహించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, భవనాలకు ఫిబ్రవరి 12, 13 తేదీల్లో లోకల్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో పేరున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి సెలవు ఇవ్వని సంస్థలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కంజర్ల రేణుక ప్రచార హోరు

- 13వ డివిజన్‌లో ఇంటింట ప్రచారం
- 'కారు' గుర్తుకు ఓటేయాలని విన్నపం



**సమయం న్యూస్, కరీంనగర్ టౌన్:** కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల బరిలో నిలిచిన 13వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి కంజర్ల రేణుక తన ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. డివిజన్ అభివృద్ధి, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొంటూ ఆమె శుక్రవారం ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు కాలనీవాసులు నీరాజనాలు పలికారు. గతంలో ఏ పార్టీ కూడా డివిజన్ అభివృద్ధిపై చిత్తశుద్ధితో దృష్టి సారించలేదని, సమగ్ర ప్రగతి కోసం బీఆర్ఎస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను కోరారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహాయ సహకారాలతో 13వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. డివిజన్ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# రేవంత్, కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే!

- కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- గేత ప్రభుత్వ అవినీతిలో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నారు
- గేజ్వేల్ బీజేపీ సభలో ఎంపీ ధర్మపురి అరవింద్ ధ్వజం



**గజ్వేల్, ఫిబ్రవరి 6 (సమయం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుంట్ల కుటుంబంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని, అందుకే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన కేసీఆర్ బాటలోనే సాగుతోందని అరవింద్ విమర్శించారు. గత ప్రభుత్వ అవినీతి అక్రమాలతో ప్రస్తుత ప్రభుత్వం పోటీ పడుతోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వందల కోట్లు దండుకున్న కేసీఆర్, హరీష్ రావులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కేంద్రం ఇచ్చే నిధులను వాడుకుంటూనే, ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేయడం రేవంత్ రెడ్డి ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమవుతున్నాయని స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లడంతో కేసీఆర్ కుటుంబ బండారం బయటపడిందని అరవింద్ అన్నారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ కోరడం కంటే ముందుగా, ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన బాధ్యులను వెంటనే జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబాన్ని కాపాడటమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అరవింద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, నాయకులు ఎల్లు రాంరెడ్డి, ఉప్పల మధుసూదన్, జశ్వంత్ రెడ్డి, పేర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.